بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ　　نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ　　وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
Qadian

www.akhbarbadr.in

**30 జనవరి 2025 క్రీ, శ. 30 సులహ్ 1404 హి, శ.**
**29 రజబ్ 1446 హి,ఖ.**

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్ నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్ అక్బర్

సంపుటి:
**10**
సంచిక :
**5**
వార్షిక చందా
600/-రూ॥

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

هُوَالَّذِیۡ جَعَلَ لَکُمُ الَّیۡلَ لِتَسۡکُنُوۡا فِیۡهِ وَالنَّهَارَ مُبۡصِرًا ؕ اِنَّ فِیۡ ذٰلِکَ لَاٰیٰتٍ لِّقَوۡمٍ یَّسۡمَعُوۡنَ

(سورۃ یونس، آیت68)

**అనువాదం:** మీరు విశ్రాంతి పొందుటకు రాత్రిని చేసినవాడే అతడు. పగులును ప్రకాశింప జేయునట్టిది చేసెను. (మాటలు) విను వారి కొరకు దీనిలో నిశ్చయముగా వలు సంకేతములు ఉన్నవి.

**(యూనూస్: 68)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్. వారిపై ప్రవక్తుత్వం అంతమైనదనగా...వారి (స) పైన సహజ సిద్ధమైన విశిష్టతలన్నియు అంతమైనవని అర్థం.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

"పూర్వపు ప్రవక్తలలో గల విశిష్టతలన్నియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఉనికిలో ఏ విధముగా ఏకం చేయాలని అల్లాహ్ తాలా నిర్ణయించు కునట్లుగా, గత గ్రంథాలలోని విశిష్టతలను, ప్రత్యేకతలను కూడ పవిత్ర ఖుర్ఆన్‌లో ఏకం చేయుటకు నిశ్చయించుకొనెను. అదే విధముగా గత వివిధ సమాజంలో గల ప్రత్యేకతలను కూడ ఈ సమాజంలో ఏకం చేయాలని నిశ్చయించుకోవడం జరిగినది. కావున మనము ఆ విశిష్టతలను తమలో ఏర్పర్చుకోవాలని అల్లాహ్ తాలా కోరుచున్నాడు. ఎంతటి గొప్ప గొప్ప విశిష్టతలను మనలను అలవర్చుకొమ్మని అల్లాహ్ తాలా మనలను ఆదేశించడం జరిగినదో, ఆ విశిష్టతలకు తగిన సామర్థ్యములను కూడ మనకు అనుగ్రహించడం జరిగినదనే విషయంను మరిచిపోకూడదు. ఎందుకనగా అందుకు అనుగుణంగా సామర్థ్యములు లేనిచో మానవుడు వాటిని ఏ పరిస్థితిలోను ఏ విధముగా పొందలేడు. అందుకు ఉదాహరణ ఈ విధముగా గలదు. ఒక వ్యక్తి ఒక వర్గము వారిని విందుకు ఆహ్వానించినప్పుడు ఆయా వర్గము వారికి అనుగుణముగానే వంటకాలు సిద్ధము చేయించును. అందుకు తగినట్లుగానే స్థలంను ఏర్పాటు చేయును. విందు వెయ్యి మందిని ఆహ్వానించి కేవలం కొందరు కూర్చునుటకు సరిపడు నంతగానే పందిరి వేయడం అనేది ఎన్నడు జరుగదు. విందు వెయ్యి మందికి ఇస్తున్నప్పుడు స్థలంను కూడ అందుకు తగినట్లు గానే సిద్ధము చేయును. ఆహ్వానితుల అవసరాలను తప్పకుండా దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేయడం జరుగును. అదే విధముగా దైవగ్రంథము కూడ ఒక విందు. ఒక ఆతిథ్యం. పవిత్ర ఖుర్ఆన్ ఒక విందు, ఒక ఆతిథ్యంను ఇచ్చుటకు ప్రపంచ మంతటిని ఆహ్వానిస్తుంది. ప్రపంచమంతటికి ఈ గ్రంథము ఒక విందు. ఈ విందు కోసం అల్లాహ్ తాలా ఏర్పాటు చేసిన స్థలం మానవుని సామర్థ్యములు, ఆ సామర్థ్యములే కూర్చునే చోటు. అందుకే పవిత్రఖుర్ఆన్‌లోని ఫలానా ఆదేశమును పాటించే శక్తి మాకు లేదని మానవుడు తెలుపడం చాలా తప్పుడు విధానం. కష్టతరమైన పని. మానవుడు ఆచరించుటకు కావలసిన శక్తి , సామర్థ్యములన్నింటిని అల్లాహ్ తాలా మానవునికి ప్రసాదించినాడు. ఈ సమాజంలోని ముసల్మానులలో గల స్వచ్ఛమైన ముస్లింలకు అది కూడ ప్రత్యేకించి తమ విశ్వాసమును కాపాడుకొను వారికి ఆ సామర్థ్యములను ప్రసాదించడం జరిగినది. సామర్థ్యములు లేకుండా ఏ పని చేయలేరు. ఒకవేళ ఎద్దులు, కుక్కలు మరియు ఇతర జంతువుల ముందు పవిత్ర ఖుర్ఆన్ బోధనలు వినిపించినచో అవి వాటిని అర్థం చేసుకోలేవు. ఎందుకనగా వాటికి ఈ పవిత్ర బోధనలను అర్థం చేసుకొను శక్తి, సామర్థ్యములు లేవు. కాని అల్లాహ్ తాలా ఆ బోధనలనుండి మనము ప్రయోజనం పొందుటకు మనకు ఆ శక్తి సామర్థ్యములను ప్రసాదించాడు.......

... సర్వోన్నత విశ్వాసి, అత్యుత్తమ జ్ఞాని, ప్రవక్తల నాయకులైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా మనకు ప్రసాదించెను. సంపూర్ణ, మహాగొప్ప పుస్తకమును వారిపై అవతరింప జేసెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్. వారిపై ప్రవక్తుత్వం అంతమైనదనగా ఎవరో గొంతు పిసికి అంతము చేసినట్లని దాని అర్థం కాదు. ఇలాంటి ముగింపు గర్వించ దగినది కాదు. ఆ మహా ప్రవక్త పైన నబువ్వత్ ముగిసినదనగా వారి (స) పైన సహజ సిద్ధమైన విశిష్టతలన్నియు అంతమైనవని అర్థం. అనగా ఆదమ్ (అ) నుండి మరియమ్మ కుమారుడైన ఏసు వరకు వివిధ ప్రవక్తలకు ఒకరికి ఒకటి, మరొకరికి మరొకటిగా నొసంగబడిన విశిష్టతలన్నియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలో సమకూర్చబడినవి. కావున ఈ సహజ సిద్ధమైన విశిష్టతల వలన వారు ఖాతమున్నబియ్యీన్ అయినారు. ఇలాగే విభిన్న పుస్తకాలలో అవతరించిన సకల బోధనలు , ఆదేశములు , విజ్ఞానము లన్నియు పవిత్ర ఖురాన్‌పై అంతమైనవి. కావున పవిత్ర ఖుర్ఆన్ కూడ సర్వోన్నత గ్రంథముగా చెప్పుకోవచ్చును.....

... హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతము న్నబియీన్‌గా విశ్వసించడం లేదని నాపై, నా జమాఅత్‌పై నిందలు వేయుచున్నారు. ఇది ఎంతో ఘోరమైన ఆరోపణయని గుర్తుంచుకోవలెను. మేము ఎంతటి పటిష్ఠ విశ్వాసముతో, విజ్ఞానముతో, వివేకముతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్న బియీన్‌గా విశ్వసిస్తున్నామో, నమ్ముచున్నామో అందులో ఒక లక్షవ వంతు కూడ వారు నమ్మరు, విశ్వసించరు. వారి కింత అవగాహనయే లేదు. ఖాతముల్ అన్బియాలోని ఖతమే నబువ్వత్‌లో గల వాస్తవమును, రహస్యమును వారు అసలే అర్థము చేసుకోలేరు. వారు కేవలం తమ తాత ముత్తాతలతో ఒక పదమును వినియున్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు. ఖత్మేనబువ్వత్ అనగా ఏమిటో కూడ తెలియదు. దానిని ఎందుకు విశ్వసించవలసి ఉంటుందో కూడ తెలియదు. కాని మేము సంపూర్ణ విశ్వాసముతో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియాగా విశ్వసించుచున్నామని అల్లాహ్ కు తెలియును. అల్లాహ్ తాలా ఖత్మేనబువ్వత్ వాస్తవికతను ఎంతగా మాపై బహిర్గతం చేసాడనగా, దాని విజ్ఞాన పానీయం మాకు త్రాగించబడెను. మేమొక ప్రత్యేక అభిరుచిని పొందుచున్నాము. (మల్ఫూజాత్)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ అనస్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఏ ముసల్మానుడైన ఏదైన మొక్కను నాటి నప్పుడు లేదా వ్యవసాయం చేసినప్పుడు వాటి (పొలాలు మరియు పండ్ల చెట్ల) నుండి పశుపక్షాదులు గాని లేక మానవులు గాని తిన్నచో అట్టి ముసల్మాను వ్యక్తికి దాని వలన పుణ్య ఫలము లభిస్తుంది."

■ హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఎవరైతే వ్యవసాయం మరియు పశువుల కావల కోసం కాకుండా తన ఇష్టమేరకు కుక్కను పెంచుకుంటారో, అట్టి వారి పుణ్యం ప్రతి రోజు ఒక కీరదోస కాయంత తగ్గుతు పోతుంది. "

■ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. "ఎవరైతే వ్యవసాయం మరియు మేకల కాపల కోసం కాకుండా కుక్కను పెంచుకుంటారో ప్రతి రోజు వారి పుణ్య ఫలములో నుండి ఒక కీరదోసకాయ ఫలము తగ్గిపోతుంది.

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) నమాజ్ సల్పుచున్న సమయంలో నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంను తెలుపే వాడిని, అందుకు హుజూర్ (స) నాకు సమాధానం కూడ ఇచ్చేవారు. కాని మేము ఎబిసీనియా ప్రస్థానం నుండి తిరిగి వచ్చిన తరువాత మరల నేను హుజూర్ (స) నమాజ్‌లో ఉండగా సలాంను తెలుపగా, ఈ సారి హుజూర్ (స) సమాధానం ఇవ్వలేదు. కాని (తరువాత) " నమాజ్ కూడ భక్తి శ్రద్ధలతో కూడినది" అని అన్నారు.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

బనూ ముస్తలిఖ్ యుద్ధం నుండి తిరిగి వస్తున్న సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నఖీ అనే ప్రాంతం నుండి ప్రయాణిస్తున్న తరుణంలో అక్కడ విశాలమైన కంచెలను, పచ్చిగడ్డిని, అనేక చెరువులను చూశారు. హుజూర్ (స) అక్కటి నీటిని గూర్చి అడిగి తెలుసుకోగా, వారు ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! వేసవి కాలంలో ఈ ప్రాంతపు నీటి మట్టం తగ్గిపోతుంది. చెరువులలోని నీరు ఇంకిపోతుంది అని ప్రజలు సమాధానం ఇచ్చారు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రాంతంలో నీటి బావులను త్రవ్వించమని, నఖీ ప్రాంతపు విశాల మైదానాలను కంచెలుగా మార్చమని హాతిబ్ బిన్ బల్తఅ రజిను ఆదేశించారు.

ఒకసారి నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ప్రయాణించాను. ఆ సమయంలో నేను తక్కువ వయస్సులో మరియు బక్క పలుచగా ఉన్నాను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలను పరుగుపందెంలో పాల్గొనండి అని ఆదేశించారు. కావున అందరు పరుగులు తీశారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పదా మనం ఇద్దరం పరుగులు తీద్దాం అని నాతో అన్నారు. పరుగులో పందెం వేసుకుందాం. అలా మేము పరుగులు తీశాము. ఆ సమయంలో నేను గెలిచాను.

నేను నా కాలకృత్యాలను తీర్చుకొని తిరిగి నా శిభిరము వద్దకు వస్తుండగా, నా చేతితో నా మెడను తాకిచూశాను. అప్పుడు నా మెడలో ఉన్నటు వంటి జఫార్ వైద్యురాళ్ళతో చేసినటు వంటి కంఠ ఆభరణము కనిపించలేదు. ఆ కంఠ హారం ఎక్కడో తెగిపడిపోయింది. నేను వెనుదిరిగి ఆ హారంను వెదుకోసాగాను. ఆ వెదుకులాటలో సమయం గడిచిపోయింది. అనగా ఆలస్యమైనది.

ఆ కాలంలో మహిళలు చాల తెలికగా ఉండేవారు. లావుగా ఉండేవారు కాదు. వారికి శరీరం నిండా సరిగ్గా మాంసం ఉండేది కాదు. చాలా తక్కువగా భుజించేవారు. కావున ఆ ప్రజలు కూడ అంభారీ తెలికగా ఉన్న విషయాన్ని గుర్తించలేక పోయారు. నేను ఒక యువతిని కావున వారు అంభారీని చూడకుండానే నా అంభారీని ఎత్తి ఒంటెపై అమర్చినారు. ఆపై వారు ఒంటెను తీసుకోని బయలుదేరినారు.

నేను ముస్తఅ తల్లి ఇరువురం బయటికి వెళ్ళాము.మేము మా కాలకృత్యాలను ముగించుకోని తిరిగి వస్తున్న తరుణంలో ముస్తఅ తల్లి తన దుప్పటి తట్టి క్రిందపడి పోయినది. ఆ క్రమంలో ముస్తఅకు పాపం తగులు గాకా! అని పలికింది. అందుకు నేను ఎంతటి మాట అన్నావు? బదర్ యుద్ధంలో పాల్గొన్న వ్యక్తిని గూర్చి ఇలా తిట్ట వచ్చునా? అని అడిగాను. అప్పుడు ఆమే ఓ అమాయకురాలా! అతడు ఏమి మాట్లాడుతున్నాడో నీవు వినలేదా?. హజ్రత్ ఆయిషా రజి ఇలా అన్నారు. అందుకు నేను అతడు ఏమి మాట్లాడుతున్నాడు? అని అడిగాను. అప్పుడు ఆమే నాకు ఈ నిందారోపణను గూర్చి మాట్లాడుకునేవారిని గూర్చి తెలియజేసింది.

నేను ఇంటికి తిరిగి వచ్చిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా వద్దకు వచ్చారు. హుజూర్ (స) నాకు సలాంలు చేశారు. ఆపై నీ ఆరోగ్యం ఎలా ఉన్నది? అని అడిగారు. అప్పుడు నేను మా తల్లిదండ్రుల వద్దకు వెళ్ళుటకు మీరు నాకు అనుమతిని ఇస్తారా? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు అనుమతిని ఇచ్చారు.

నేను ఆ రోజు మొత్తం ఏడుస్తూనే కూర్చున్నాను. నా కన్నీరు ఆగలేదు. నాకు నిద్రపట్టలేదు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. నా తల్లి దండ్రులు కూడ నా వద్ద ఉన్నారు. నేను అలా రెండు రాత్రులు ఒక పగులు ఏడుస్తూనే ఉన్నాను. నా కన్నీరు ఆగలేదు, నాకు నిద్రపట్టలేదు.

అల్లాహ్ ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తాము కూర్చున్న చోటు నుండి నిలబడక ముందే, ఆ సమయంలో ఇంట్లో ఉన్నవారిలో ఏ ఒక్కరు కూడ ఏ మాత్రం కదలక ముందే హుజూర్ (స) పై దైవవాణి అవతరించినది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై నుండి దైవవాణి స్థితి పూర్తిగా దూరమైన తరువాత హుజూర్ (స) చిరునవ్వు చిందించారు. మొట్ట మొదటగా హుజూర్ (స) పలికిన మాట ఓ ఆయిషా ! అల్లాహ్ తాలా నిన్ను నిరపరాధిగా ప్రకటించాడు.

ఈ రోజు నేను మరల దుఆల వైపు మీకు శ్రద్ధను కల్పిస్తున్నాను. బంగ్లాదేశ్‌కు చెందిన అహ్మదీయుల కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారి పరిస్థితులను త్వరగాఆ చక్కదిద్దును గాకా! పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారి పరిస్థితులు కూడ త్వరగా చక్క దిద్దును గాకా! పీడితు ఫలస్తీనీయుల కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారి పరిస్థితిపై కరుణించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 16 ఆగష్టు 2024, ( 16 జహూర్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత కొన్ని జుమా ప్రసంగాల నుండి బనూ ముస్తలిఖ్ యుద్ధ ప్రస్తావన కొనసాగుతున్నది. ఈ యుద్ధపు మరిన్ని వివరాలను గూర్చి ఈ విధముగా లిఖించబడినవి. బనూ ముస్తలిఖ్ యుద్ధం నుండి తిరిగి వస్తున్న సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నఖీ అనే ప్రాంతం నుండి ప్రయాణిస్తున్న తరుణంలో అక్కడ విశాలమైన కంచెలను, పచ్చిగడ్డిని, అనేక చెరువులను చూశారు. హుజూర్ (స) అక్కటి నీటిని గూర్చి అడిగి తెలుసుకోగా, వారు ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! వేసవి కాలంలో ఈ ప్రాంతపు నీటి మట్టం తగ్గిపోతుంది. చెరువులలోని నీరు ఇంకిపోతుంది అని ప్రజలు సమాధానం ఇచ్చారు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రాంతంలో నీటి బావులను త్రవ్వించమని, నఖీ ప్రాంతపు విశాల మైదానాలను కంచెలుగా మార్చమని హాతిబ్ బిన్ బల్తఅ రజిను ఆదేశించారు. ఆపై హజ్రత్ బిలాల్ బిన్ హారిస్ ముజనీ గారిని అట్టి పనికి పర్యవేక్షకులుగా నియమించారు. అందుకు వారు రజి ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఈ మైదానంలోని ఎంత ప్రాంతాన్ని కంచెగా ఏర్పాటు చేయవలెను అని అడుగగా, హుజూర్ (స) “ సూర్యోదయ సమయంలో గట్టిగ పిలిచే ఒక వ్యక్తిని ముఖమ్మల్ అనే కొండపై నిలబెట్టి అతని పిలుపులు ఎంత దూరం వినిస్తాయో

అంత దూరం వరకు ముసల్మానుల యుద్ధ ఒంటెలు, గుర్రాలు మేయుటకు కంచెను ఏర్పాటు చేయుము" అని ఆదేశించారు. హుజూర్ (స) ఆ కంచెకు అట్టి ప్రామాణికాన్ని ఏర్పాటు చేశారు. హజ్రత్ బిలాల్ రజి మరల " ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! సాధారణ ముసల్మానుల జంతువులు గడ్డి మేయుటకు ఏమి చేయమంటారు? " అని అడిగారు. అందుకు హుజూర్ (స) " ఆ జంతువులు ఈ కంచెలోకి ప్రవేశించకూడదు " అని ఆదేశించారు. అప్పుడు నేను మరల " ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! కొద్ది పాటి మేకలు, గొర్రెలు కల్గి, మేతకోసం దూర ప్రాంతాలకు వెళ్ళలేని వృద్ధ పురుషులు, మహిళలను గూర్చి మీరు (స) ఏ ఆదేశాన్ని ఇస్తున్నారు?" అని విన్నవించుకోగా, అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం " వారిని మోపుకోవడానికి కంచెలోకి అనుమతించుము " అని ఆదేశించారు.

**(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 352-353, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ఒక విధముగా చూసినచో ప్రభుత్వ కంచెను ఏర్పాటు చేశారు. అందులో కేవలం పేదలకు మాత్రమే అనుమతినిచ్చారు. మిగిలిన వారికి మీరే మీ మీ జంతువుల కోసం వ్యక్తిగత కంచెలను ఏర్పాటు చేసుకోండి, ఈ ప్రభుత్వ కంచెలో ప్రభుత్వ జంతువులే మేస్తాయి అని చెప్పడం జరిగింది. ఈ కంచెలు హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజిల కాలం వరకు అలాగే కొనసాగాయి. ఆ తరువాత గుర్రాలు మరియు ఒంటెల సంఖ్య పెరుగడంతో మరొక చోట కంచెను ఏర్పాటు చేశారు.

**(దాయిరే మాఅరిఫ్ సీర్ ముహమ్మద్ రసూలుల్లాహ్ (స), సంపుటి 7, పేజి 282-283, బజమే ఇక్బాల్ లాహోర్)**

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సహాబ రిజ్వానుల్లాహ్ అలైహింలను ఎల్లప్పుడు చురుకుగా, ఉత్సాహవంతముగా, ఆరోగ్యముగా ఉండే ఏర్పాట్లు చేసేవారు. అప్పుడప్పుడు హుజూర్ (స) వారిలో వీరత్వం, పరాక్రమం, విశ్వాసం మరియు జిహాద్ శిక్షణ వంటివి బలోపేతం చేయుటకు తగిన క్రీడలను నిర్వహించేవారు. అలాంటి క్రీడల వలన వారిలో పట్టుదల, ఆత్మవిశ్వాసం, ఉత్సాహం, వీరత్వం అంతకంతకు పెరిగిపోయేవి. ఒక విధముగా చెప్పదలచినచో క్రీడలను నిర్వహించేవారు. ఈ క్రమంలోనే బనూ ముస్తలిఖ్ యుద్ధం నుండి తిరిగి వస్తున్న సమయంలో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నఖీ ప్రాంతానికి చేరుకోని సహాబాల మధ్య గుర్రము మరియు ఒంటెల పరుగు పందాలను నిర్వహించారు. ఈ క్రమంలో హుజూర్ (స) ఒంటె కస్వా ఇతర ఒంటెలన్నింటి కన్న ముందు స్థానంలో నిలిచింది. ఆ ఒంటెపై హజ్రత్ బిలాల్ బిన్ రబాహ్ రజి స్వారీ చేశారు. అదే విధముగా గుర్రాలను చూసినచో వాటిలో కూడ హుజూర్ (స) గుర్రము ఇతర గుర్రాలన్నింటి కన్న ముందు స్థానంలో నిలిచింది. హుజూర్ (స) వద్ద రెండు గుర్రాలు ఉండేవి. ఒకదాని పేరు లిజాజ్ కాగా, రెండవదాని పేరు జరిబ్. ఆ రోజు జరిబ్ పోటిలో పాల్గొన్నది. ఆ గుర్రముపై హజ్రత్ అబూ ఉసయ్యద్ సాఅదీ రజి స్వారీ చేశారు. అలా ఆ గుర్రము మొదటి స్థానంలో నిలిచింది.

**(సుబూలుల్ హుదా వ ర్రిషాద్, సంపుటి 4, పేజి 353, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్) (సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 7, పేజి 197, దారుస్సలాం రియాజ్)**

ఈ ప్రాంతంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా రజి తో పరుగు పందెంలో పాల్గొన్నట్లు తెలుస్తుంది. ఇమ్తఉల్ అస్మాఅలో అనే పుస్తకంలో ఈ విధముగా గలదు. ఈ యుద్ధంలో అనగా బనూ ముస్తలిఖ్ యుద్ధ ప్రయాణంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా రజితో పరుగు పందెంలో పాల్గొన్నారు. హజ్రత్ ఆయిషా రజి తమ దుస్తువులను ఒడిసి పట్టుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ తమ పొడవాటి చొక్కాను పట్టుకున్నారు. ఆపై పరుగులు తీశారు. ఆ క్రమంలో హుజూర్ (స) హజ్రత్ ఆయిషా రజిపై గెలుపొందారు. ఆపై ఇలా అన్నారు. ఈ గెలుపు గతంలో నీవు నాపై గెలిచిన గెలుపు కు సమానం.

ఈ వాక్యములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గతంలో జరిగిన పరుగు పందెను గూర్చి కూడ సూచన ప్రాయంగా తెలియజేశారు. ఒకసారి హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ రజి ఇంటికి వెళ్ళారు. హజ్రత్ ఆయిషా రజి గారి చేతిలో హుజూర్ (స) ఏదో వస్తువును చూశారు. ఆ వస్తువును చూపించమని హుజూర్ (స) కోరగా, వారు రజి నిరాకరించారు. అలా అక్కడి నుండి పరుగు తీశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ హజ్రత్ ఆయిషా రజి వెనకాల పరుగుతీశారు కాని వారు రజి వెగంగా పరుగెత్తుత్తూ తప్పించుకున్నారు. ఈ విషయాలు హుజూర్ (స) కుటుంబానికి చెందినవి. తమ కుటుంబం ఎల్లప్పుడు సంతోషంగా ఉండడానికి హుజూర్ (స) ఇలా చేసేవారు. తమ కుటుంబీకుల ఆనందం కోసం హుజూర్ (స) ఇలా చేసేవారు. ప్రతి పనిలోను హుజూర్ (స) మనకు గొప్ప ఆదర్శమూర్తులు. కావున తమ భార్యలతో కఠినముగా, కర్కషముగా వ్యవహరించువారికి ఇది ఒక గుణపాఠం.

అల్లామా ఇబ్నే జైజీ గారు హజ్రత్ ఆయిషా రజిను ఆధారం చేసుకోని ఒక కథనాన్ని పొందుపరిచారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. ఒకసారి నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ప్రయాణించాను. ఆ సమయంలో నేను తక్కువ వయస్సులో మరియు బక్క పలుచగా ఉన్నాను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలను పరుగుపందెంలో పాల్గొనండి అని ఆదేశించారు. కావున అందరు పరుగులు తీశారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పదా మనం ఇద్దరం పరుగులు తీద్దాం అని నాతో అన్నారు. పరుగులో పందెం వేసుకుందాం. అలా మేము పరుగులు తీశాము. ఆ సమయంలో నేను గెలిచాను. పైన పేర్కొనబడిన కథనము మరొక సందర్భములో చోటు చేసుకోని ఉండవచ్చును. మొత్తానికి ఇలాంటి ప్రేమ పూర్వక సంఘటనలు జరుగుతుంటాయి. ఆ తరువాత చాల కాలం గడిచింది. మరల ఇలా తెలిపారు. అప్పటికే నేను శారీర పరంగా, బరువు పరంగా పెరిగాను. మరొక ప్రయాణంలో నేను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ప్రయాణించాను. ఈ సారి కూడ హుజూర్ (స) పరుగు పందెంలను నిర్వహించండి అని ప్రజలను సూచించారు. కావున ప్రజలు పరుగులు తీశారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పదా మనం కూడ పరుగెడుదాం అని అన్నారు. మరల మేము పరుగులు తీశాము. ఈ సారి హుజూర్ (స) గెలుపొందారు. అప్పుడు హుజూర్ (స) నవ్వుతూ ఇలా అన్నారు. గతంలో నీ గెలుపుకు ఇది ప్రతి గెలుపు.

**(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 393, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఈ ఘటనను ఇలా పేర్కొన్నారు. " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ తమ సతీమణులతో ప్రయాణం చేసేవారు. ఒకసారి సైనికుల ముందు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ ఆయిషా రజి పరుగులు తీశారు. " వేరుగా కాదు, సైన్యం ముందు. " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరుగు పందెంలో ఓడిపోయారు. హజ్రత్ ఆయిషా రజి గెలిచారు. మరొకసారి మరల పరుగు పందెంలో పాల్గొన్నారు. ఈ సారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గెలిచారు, హజ్రత్ ఆయిషా రజి ఓడిపోయారు. ఎందుకనగా అప్పటి వరకు హజ్రత్ ఆయిషా రజి శరీర పరంగా ధృడమైనారు. ఆ సందర్భములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. **యా ఆయిషాత తిలక బితల్క.** అనగా ఓ ఆయిషా! ఆ ఓటమికి బదులుగా ఈ ఓటమి. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సతీమణులతో కలిసి ప్రయాణించడం, ఆటలు ఆడడంను చులకనగా భావించేవారు కాదు. ఇస్లాం ఏయే ఏయే అంశాలలో అనుమతిని ఇచ్చిందో ఆయా అంశాలను తప్పుగా భావించకూడదు. "

**(ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 33, పేజి 269-270, జుమ ప్రసంగం 5 సెప్టెంబర్ 1952)**

కొంత మంది పూర్వీకులు చులకనగా భావించేవారు, నేడు కూడ కొందరు అలా భావించేవారు ఉన్నారు. భార్యలను చాలా దూరంగా పెడుతారు. నేడు కూడ అతిగా మొహమాటం పడుతుంటారు. భర్తలు ముందుగా వెళ్ళుతుంటారు, వారి వెనకాల భార్యలు వెనకాల నడుస్తుంటారు. లేదా ఇరువురి మధ్యలో దూరం ఉంటుంది. నేడు ఇలాంటి భావనలు కల్గినవారు ఎవరైన ఉన్నచో అలాంటి వారందరికి ఈ ఘటన ఒక గుణపాఠంతో కూడ ఆదర్శం. మహిళలతో ఇలా వ్యవహరించాలని ఇస్లాం మనకు నేర్పించింది. ఆ బోధనలను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించి చూపించారు.

ఈ ప్రయాణంలోనే ఇఫఖ్ (నిందారోపణ) చేయబడిన ప్రస్తావన కూడ గలదు. ఆ ఘటనకు చెందిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. బనూ ముస్తలిఖ్ యుద్ధం నుండి తిరిగి వస్తున్న సమయంలో కపట విశ్వాసులు మరొక విపత్తును సృష్టించారు. ఆ విపత్తు ఏమిటనగా ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ ఆయిషా రజి గారిపై నిందారోపణ చేశారు. ఈ నిందారోపణనే ఇఫఖ్ ఘటన అని కూడ పిలుస్తారు. ముందుగా నీటి విషయంలో అబ్దుల్లాహ్ బిన్ ఉబైయి అల్లరులను సృష్టించాలని

ప్రయత్నించాడు. ఇది రెండవ ఘటన. సహి బుఖారికి చెందిన కథనము ప్రకారంగా చూసినచో హజ్రత్ ఆయిషా రజి ఇఫఖ్ ఘటనను గూర్చి ఇలా వివరముగా తెలియజేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని ప్రయాణంనకు బయలుదేరాలనుకున్నచో తమ సతీమణుల పేర్లను చిట్టీ వేసేవారు. ఎవరు పేరు వస్తుందో వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమతో ప్రయాణంలో తీసుకవెళ్ళేవారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. ఒక యుద్ధ ప్రయాణం కోసం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మా పేర్లను చిట్టీ వేశారు. మరల ఇలా తెలిపారు. ఆ చిట్టీలో నా పేరు వచ్చింది. కావున నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ప్రయాణం చేశాను. అప్పటికే ముసుగు ధరించే ఆదేశం అవతరించింది. ఈ ఘటన ముసుగు ధరించమనే ఆదేశం అవతరించిన తరువాత జరిగినది. మరల ఇలా తెలిపారు. నన్ను ఒక అంభారీలో కూర్చోబెట్టి ఒంటెపై తీసుకవెళ్ళేవారు. మళ్ళి అంభారీని ఒంటెపై నుండి క్రిందికి దించేవారు. ఇలా మా ప్రయాణం కొనసాగుతుంది. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యుద్ధంలో పాల్గొన్నారు. ఆ తరువాత విజయంతో తిరుగు ప్రయాణం ప్రారంభించారు. అలా తిరిగి వస్తున్న క్రమంలో మేము మదీనాకు సమీపంలోకి చేరుకున్న తరువాత రాత్రి వేళ హుజూర్ (స) బస చేశారు. ఉదయం మరల ప్రయాణం ప్రారంభించండం అని హుజూర్ (స) ఆదేశించారు. కావున నేను నా శిభిరంలో నుండి లేచి కాలకృత్యాలు తీర్చుకోవడానికి సైన్యంను దాటుకుంటూ బయటికి వెళ్ళాను. మరల ఇలా తెలిపారు. నేను నా కాలకృత్యాలను తీర్చుకొని తిరిగి నా శిభిరము వద్దకు వస్తుండగా, నా చేతితో నా మెడను తాకిచూశాను. అప్పుడు నా మెడలో ఉన్నటు వంటి జఫార్ వైడ్యురాళ్ళతో చేసినటు వంటి కంఠ ఆభరణము కనిపించలేదు. జఫార్ సనఅకు సమీపంలోని యమన్‌లో ఉన్నటు వంటి ఒక పర్వతము మరియు నగరము పేరు. అక్కడి వైడుర్యాలు చాలా ప్రసిద్ధి చెందినవి. మరల ఇలా తెలిపారు. ఆ కంఠ హారం ఎక్కడో తెగిపడిపోయింది. నేను వెనుదిరిగి ఆ హారంను వెదుకోసాగాను. ఆ వెదుకులాటలో సమయం గడిచిపోయింది. అనగా ఆలస్యమైనది. మరల ఇలా తెలిపారు. నా అంభారీని ఎత్తి ఒంటెపై కూర్చోబెట్టే వారు వచ్చారు. వారు వచ్చి నేను ఆ అంభారీలోనే ఉన్నాను అని వారు భావించి, నా అంభారీని ఎత్తి నేను ప్రయాణించే ఒంటెపై అమర్చినారు. ఆ కాలంలో మహిళలు చాల తెలికగా ఉండేవారు. లావుగా ఉండేవారు కాదు. వారికి శరీరం నిండా సరిగ్గా మాంసం ఉండేది కాదు. చాలా తక్కువగా భుజించేవారు. కావున ఆ ప్రజలు కూడ అంభారీ తెలికగా ఉన్న విషయాన్ని గుర్తించలేక పోయారు. నేను ఒక యువతిని కావున వారు అంభారీని చూడకుండానే నా అంభారీని ఎత్తి ఒంటెపై అమర్చినారు. ఆపై వారు ఒంటెను తీసుకోని బయలుదేరినారు. చివరికి నాకు నా హారం దొరికింది. నేను తిరిగి వచ్చేసరికి సైన్యం అక్కడి నుండి వెళ్ళిపోయింది. బహుశా నేను హారంను వెదుకుతున్న సమయంలోనే వారు వెళ్ళిపోయి ఉండవచ్చును. నేను ఆ హారాన్ని వెతికి పట్టుకోని వచ్చాను. ఆ తరువాత సైన్యాన్ని అనుసరించాను కాని కనిపించలేదు. మరల ఇలా తెలిపారు. కావున నేను శిభిరాలు ఏర్పాటు చేసిన ప్రాంతానికే తిరిగి వచ్చాను. అక్కడ పలుకరించేవారు లేరు, సమాధానం ఇచ్చేవారు లేరు. అందరు వెళ్ళిపోయారు. అక్కడ ఎవరు కనిపించడం లేదు. నేను బస చేసిన శిభిర ప్రాంతానికే తిరిగి వచ్చాను. నేను లేని విషయాన్ని గమనించినచో వారే తిరిగి వస్తారు అని భావించాను. ఆ క్రమంలోనే నేను అక్కడ ఆలోచిస్తూ కూర్చున్నాను. అంతలోనే నాకు నిద్రపట్టింది. నేను పడుకున్నాను. సఫ్వాన్ బిన్ ముఅత్తల్ సులమి జక్వానీ సైన్యం వెనకాల వస్తున్నారు. సైన్యం వెనకాల ఉంటూ సైన్యాన్ని అనుసరించడం, సైన్యం బస చేసిన ప్రాంతంలో గాని ప్రయాణిస్తున్న సమయంలో గాని పడిపోయినా లేదా మర్చిపోయిన వస్తువులను తీసుకోని, సమకూర్చుకోని వచ్చే బాధ్యతను వారికి అప్పగించారు. వారు నా శిభిరపు ప్రాంతానికి సుమారు దగ్గరికి చేరుకోని చూడగా అక్కడ ఒక వ్యక్తి పడుకోని ఉండడాన్ని చూశారు. ముసుగు ధరించే ఆదేశం అవతరించక ముందే వారు నన్ను చూశారు కావున, నన్ను చూడగానే వారు నన్ను గుర్తుపట్టారు. మరల ఇలా తెలిపారు. వారు నన్ను చూసి గుర్తించిన తరువాత ఇన్నా లిల్లాహి చదువుతుండగా ఆ శబ్ధానికి నేను మేల్కొన్నాను. ఆపై నా దుప్పటితో నేను నా ముఖమును కప్పుకున్నాను. అల్లాహ్ ప్రమాణం! నేను ఒక్క మాట కూడ మాట్లాడలేదు. ఇన్నా లిల్లాహి కాకుండా మరే పదాన్ని కూడ నేను వారి నోటి నుండి వెలువడుతుండా వినలేదు. వారు ఒంటె నుండి క్రిందికి దిగారు. తన ఒంటెను కూర్చోబెట్టారు. దాని ముందు కాళ్ళపై కాలు పెట్టారు. నేను కూర్చున్న చోటు నుండి వచ్చాను, ఒంటెపై కూర్చున్నాను. వారు ఒంటెను తీసుకోని నడిచారు. అలా మేము సైనికులు మరల బస చేసిన ప్రాంతానికి మిట్ట మధ్యాహ్నం తీవ్రమైన ఎండలో చేరుకున్నాము. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. చాలా పెద్ద అపనింద వేసి నాశనం కావలసిన వారు నాశనమైపోయారు. వారిలో ముఖ్యుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్. ఉర్వా మరల ఇలా తెలిపాడు. అతని నుండే పుకార్లు వచ్చేవి, అతని చుట్టు ప్రక్కల ఉన్నవారే అలా మాట్లాడుకునేవారు. అతడు వాటిని నిజమే కావచ్చును అని బలపర్చేవాడు. చెవులు పెట్టి వినేవాడు. గ్రుచ్చి గ్రుచ్చి అడిగేవాడు. ఉర్వా ఇలా కూడ తెలిపాడు. ఈ అపవాదును మోపిన వారిలో హస్సాన్ బిన్ సాబిత్, మిస్‌తఅ బిన్ ఉసాస మరియు హమ్నా బిన్త్ జహష్‌లతో పాటు మరి కొంత మంది ఉన్నారు కాని వారి పేర్లు నాకు తెలియవు. ఇలా కథనము తెల్పువ్యక్తి అన్నాడు. కాని నిజానికి దీని వెనకాల ఒక ముఠానే ఉన్నట్లుగా అల్లాహ్ తాలా తెలిపాడు. ఇందులో అత్యంత ప్రధానమైన పాత్రను పోషించింది అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిణ్ సులూల్‌యే. ఉర్వా మరల ఇలా తెలిపాడు. హజ్రత్ హస్సాన్ రజిను గూర్చి చెడుగా మాట్లాడడాన్ని హజ్రత్ ఆయిషా రజి అయిష్ట పడేవారు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. అతడు ఎంత గొప్పవారనగా అతడు మా తండ్రి మరియు వారి తండ్రి అనగా నా తండ్రి గారి తండ్రి మరియు నా గౌరవమైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవం కొరకు మీ కంటే గొప్ప ఢాలుగా నిలిచేవారు. అం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల చాలా మంచి సదుద్దేశంను కల్గిన వారు, ఎంతో స్వచ్ఛత కల్గినవారు, విధేయత మరియు అంకిత భావం గలవారు. అందుకే వారిని గూర్చి చెడుగా మాట్లాడడాన్ని, వారి పట్ల చెడుగా వినడానికి గాని హజ్రత్ ఆయిషా రజి ఇష్టపడేవారు కాదు.

హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. మేము మదీనాకు చేరుకున్న తరువాత ఒక నెల రోజుల వరకు నేను అనారోగ్యంగానే ఉండిపోయాను. ప్రయాణం మొదలైనది, వీరు అక్కడికి చేరుకున్నారు. సైనికులు ముందుకు వెళ్ళిపోయారు. ఆ తరువాత మదీనాకు చేరుకున్నారు. కావున ఇలా తెలిపారు. మదీనా చేరుకున్న తరువాత నేను అనారోగ్యమునకు గురైనాను. ప్రజలు అపవాదులు మోపేవారిని గూర్చి మాట్లాడుకోసాగారు. కాని నాకు మాత్రం ఆ విషయం గూర్చి ఏమియు తెలియదు. అనారోగ్యంగా ఉన్నాను. ఇంట్లోనే ఉన్నాను. అందువలన నాకు ఏమియు తెలిసేది కాదు. నేను అనారోగ్యంగా ఉన్నప్పుడు నన్ను కలిచివేసిన విషయం ఏమిటనగా, సాధారణ రోజులలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాపై చూపించిన ప్రేమను ఆ రోజులలో హుజూర్ (స) నుండి నేను పొందలేక పోయాను. నేను అనారోగ్యంగా ఉన్న సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా వద్దకు వచ్చేవారు, సలాంలు చేసేవారు, నీ ఆరోగ్యం ఎలా ఉన్నది? అని అడిగేవారు. ఆ తరువాత వెళ్ళిపోయేవారు. అంతకు మించి మరేమి లేకుండెను. అంతకు మించిన ప్రేమ కనిపించేది కాదు. ఈ విషయమే నన్ను బాగా కలిచి వేసింది. నాకు అసలు ఆ చెడును గూర్చి ఏ మాత్రం తెలియను కూడ తెలియదు. మొత్తానికి నేను ఒక రోజు బయటికి వచ్చాను. నా ఆరోగ్యం కుదుట పడింది. కావున నేను ముస్తఅ తల్లిని వెంట తీసుకోని మనాసిఅ వైపు వెళ్ళాను. మనాసిఅ అనేది మహిళలు బహిర్భూమికి వెళ్ళునట్టి ప్రాంతం. మేము మా ఇళ్ళలలో మరుగు దొడ్లు కట్టించుకోవడానికి ముందు వరకు మేము కేవలం రాత్రి వేళలోనే బహిర్భూమికి వెళ్ళేవారము. అనగా కాలకృత్యాలను తీర్చుకోవడానికి మహిళలు రాత్రివేళలోనే బయటికి వెళ్ళేవారు. ఆ కాలంలో అప్పటికి ఇళ్ళలో మరుగుదొడ్లను కటించుకునేవారు కాదు. మరల వారు ఇలా తెలిపారు. అరబ్ సాంప్రదాయం ప్రకారం మేమందరం అటవి వంటి ప్రాంతానికే కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్ళేవారము. మరుగు దొడ్ల మా ఇళ్ళలో కట్టించుకోవడాన్ని మేము అయిష్టపడేవారము. కాని తరువాత అలా కట్టించుకోవడాన్ని ఒక పరపతిగా భావించుకోసాగారు. అలా ఇళ్ళలో మరుగు దొడ్ల సాంప్రదాయం ప్రారంభమైనది.

మరల ఇలా తెలిపారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. నేను ముస్తఅ తల్లి ఇరువురం బయటికి వెళ్ళాము. మరల వారు రజి అనగా హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. నేను మరియు ముస్తఅ తల్లి ఇరువురం బయటికి వెళ్ళాము. ఈ ముస్తఅ తల్లి అబూ రుహుం బిన్ ముత్తలిబ్ బిన్ అబ్దుల్‌మున్నాఫ్ గారి కుమార్తే. వారి తల్లి సఖర్ బిన్ ఆమిర్ గారి కుమార్తే. మరియు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారి పిన్నమ్మ. వారి కుమారుడు ముస్తఅ బిన్ అసాసా బిన్ అబ్బాదా బిన్ ముత్తలిబ్. మొత్తానికి నేను మరియు ముస్తఅ తల్లి ఇరువురం బహిర్భూమికి వెళ్ళి ఇంటికి తిరిగి వస్తున్నాము. మేము మా కాలకృత్యాలను ముగించుకోని తిరిగి వస్తున్న తరుణంలో ముస్తఅ తల్లి తన దుప్పటి తట్టి క్రిందపడి పోయినది. ఆ క్రమంలో ముస్తఅకు పాపం తగులు గాకా! అని పలికింది. అందుకు

నేను ఎంతటి మాట అన్నావు? బదర్ యుద్ధంలో పాల్గొన్న వ్యక్తిని గూర్చి ఇలా తిట్ట వచ్చునా? అని అడిగాను. అప్పుడు ఆమే ఓ అమాయకురాలా! అతడు ఏమి మాట్లాడుతున్నాడో నీవు వినలేదా?. హ్జ్రత్ ఆయిషా రజి ఇలా అన్నారు. అందుకు నేను అతడు ఏమి మాట్లాడుతున్నాడు? అని అడిగాను. అప్పుడు ఆమే నాకు ఈ నిందారోపణను గూర్చి మాట్లాడుకునేవారిని గూర్చి తెలియజేసింది. హ్జ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. ఆ విషయం వినగానే నా ఆరోగ్యం ఇంకా క్షీణించి పోయింది.

మరో కథనములో కాలకృత్యాలకు వెళ్ళిన విషయంను గూర్చి ఈ విధముగా పేర్కొనబడడం జరిగింది. హ్జ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. నేను కాలకృత్యాలను తీర్చుకోవడానికి బయటికి వెళ్ళాను. నాతో పాటు ముస్తఅ తల్లి కూడ ఉన్నారు. నడుస్తున్న తరుణంలో ఆమే కాలుకు ఏదో తగిలి ముందుకు పడబోయింది. ఆ క్రమంలో ముస్తఅ నాశనమైపోను అని పలికింది. అప్పుడు నేను ఓ అమ్మా! నీవు నీ కుమారుడిని దూషించుచున్నావా? అని అడిగాను. అందుకు ఆమే మౌనంగా ఉండిపోయింది. మరి కొంత దూరం నడిచిన తరువాత మరల పడబోయింది. అప్పుడు కూడ ముస్తఅ నాశనమైపోను అని పలికింది. అందుకు మరల నేను నీవు నీ కుమారుడిని ఎందుకు దూషించుచున్నావు? అని అడిగాను. ఆ తరువాత మూడవ సారి కూడ పడబోయింది. అప్పుడు కూడ ముస్తఅ నాశనమైపోను అని పలికింది. అందుకు నేను ఆమేను మందలించాను. ఈ విషయంలో బహుశా హ్జ్రత్ ఆయిషా రజి గారు ఆమే పరధ్యానంలో నడవడం వలనే అలా తగిలి ముందుకు పడబోయి ఉంటుంది అని భావించారు. మొత్తానికి మరల ఇలా తెలిపారు. నేను ఆ మహిళను మరల మందలించాను. అప్పుడు ఆ మహిళ ఇలా తెల్పినది. దేవుని ప్రమాణం! నేను నా కుమారుడిని కేవలం మీ కారణంగానే దూషిస్తున్నాను తప్ప మరే ఉద్దేశం లేదు అని పలికింది. అతని తిట్టడానికి, శపించడానికి గలకారణం మీరే అని చెప్పింది. ఆ ఆలోచనలు నా మేధస్సులోకి వస్తాయని బహుశా ఆమే భావించి ఉండవచ్చును. అప్పుడు నేను నా కారణంగా ఎందుకు? అని అడిగాను. హ్జ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. అప్పుడు ఆ మహిళ నాకు మొత్తం విషయాన్ని గూర్చి వివరముగా తెలియజేసింది. అప్పుడు ఆ మహిళ హ్జ్రత్ ఆయిషా రజి గారికి జరిగిన విషయాన్ని గూర్చి వివరముగా తెలియజేశారు. అందుకు నేను ఈ విధముగానే మాట్లాడుకుంటున్నారా? అని అడిగాను. అప్పుడు ఆమే దేవుని ప్రమాణం! ఈ విధముగానే మాట్లాడుకుంటున్నారు అని సమాధానం ఇచ్చారు. వెంటనే నేను ఇంటికి తిరిగి వచ్చాను. నేను ఏ పని మీద బయటికి వెళ్ళానో ఆ పనియే లేనట్లుగా నాకు అనిపించింది. కొద్దిగా గాని, పూర్తిగాని. నేను ఇంటికి తిరిగి వచ్చిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా వద్దకు వచ్చారు. హుజూర్ (స) నాకు సలాంలు చేశారు. ఆపై నీ ఆరోగ్యం ఎలా ఉన్నది? అని అడిగారు. అప్పుడు నేను మా తల్లిదండ్రుల వద్దకు వెళ్ళుటకు మీరు నాకు అనుమతిని ఇస్తారా? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగాను. హ్జ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. నా తల్లిదండ్రుల ద్వారా కూడ ఆ ఆరోపణలను గూర్చి ఖచ్చితమైన సమాచారాన్ని తెలుసుకోవాలని అనుకున్నాను. ఇబ్నే హిష్షామ్ ఇలా తెలిపారు. హ్జ్రత్ ఆయిషా రజి తన తల్లిదండ్రుల ఇంటికి చేరుకునే వరకు వారి రజికి వారిపై మోపిన ఆరోపణను గూర్చిఏ మాత్రం తెలియదు. నిజానికి ఉమ్మే ముస్తఅ ఘటన కూడ వారు రజి తమ తల్లి దండ్రుల ఇంటికి చేరుకున్న తరువాతనే చోటు చేసుకున్నది. మొత్తానికి ఈ రెండు రకాల కథనాలు. మరల హ్జ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు అనుమతిని ఇచ్చారు. మరొక కథనములో హ్జ్రత్ ఆయిషా రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో పాటు ఒక సేవకురాలిని తోడుగా పంపించారు అని పేర్కొన్నారు. నేను ఇంటిలోకి చేరుకున్నాను. ఆ సమయంలో మా తల్లి గారైన ఉమ్మే రుమాన్ గారు ఇంటిలోని క్రింది భాగంలో మరియు హ్జ్రత్ అబూబకర్ రజి గారు ఇంటి పై అంతస్థులో ఉన్నారు. మరియు ఖుర్ఆన్ పారాయణం చేస్తున్నారు. ఇది బుఖారికి చెందిన కథనము. మరల ఇలా తెలిపారు. నేను నా తల్లిని ఇలా అడిగాను. ఓ నా ప్రియమైన తల్లి! ప్రజలు నా గురించి ఏమేమి మాట్లాడుకుంటున్నారు?. తల్లి వారి రజితో ఇలా అన్నారు. ఓ నా ప్రియమైన కూతురా! సహనం పాటించు, ఓర్పుతో ఉండుము. అల్లాహ్ ప్రమాణం! అందమైన, సుందరమైన మహిళ ఒకరికి భార్యగా ఉన్నప్పుడు, ఆ భర్త ఆ భార్యను చాలా ప్రేమగా చూచుకుంటున్నప్పుడు ఆ భార్యకు సవితి పోరు ఉన్నప్పుడు ఆ భార్యను గూర్చి ఇలా మాటలు మాట్లాడుకోవడం సహజమే. హ్జ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. అందుకు నేను సుబ్హానల్లాహ్ అని పలికి, ఎంటి ప్రజలు ఇలాకూడ మాట్లాడుకుంటారా?, అది కూడ నా గురించి ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారా! అని అన్నాను.

మరొక కథనములో ఇలా గలదు. హ్జ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. హ్జ్రత్ అబూబకర్ రజి నా మాటలను విన్నారు. కావున పై అంతస్థులో ఖుర్ఆన్ పారాయణం చేస్తున్న వారు క్రిందికి దిగి వచ్చారు. ఆపై నా తల్లితో ఈమే ఏమైంది? అని అడిగారు. అందుకు వారు ఆయిషా రజికు తన గురించి ప్రజలు మాట్లాడుకుంటున్న మాటలు తెలిసిపోయాయి అని సమాధానం ఇచ్చింది. అందుకు హ్జ్రత్ అబూబకర్ రజి కన్నుల వెంట కన్నీరు కారింది. ఆ స్థితిలోనే వారు ఇలా అన్నారు. ఓ నా ప్రియమైన కుమార్తే! నేను ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను. నీవు నీ ఇంటికి తిరిగి వెళ్ళిపొమ్ము!. అందుకు హ్జ్రత్ ఆయిషా రజి ఇంటికి తిరిగి వచ్చినట్లుగా తెలిపారు. హ్జ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. నేను రాత్రి మొత్తం ఏడ్చుకుంటూనే ఉన్నాను. అలాగే ఉదయమైనది. హ్జ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. ఈ మధ్య కాలంలో హుజూర్ (స)పై ఎలాంటి దైవవాణి అవతరించ లేదు. అందుకు వలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి మరియు హ్జ్రత్ ఉసామా బిన్ జైద్ రజిలను పిలిచించారు. వారి ఇరువురిని సలహా అడిగారు. వారి ఇరువురితో తన శ్రీమతికి వదిలి వేయి విషయంను గూర్చి సలహాలను అడిగారు. అనగా హ్జ్రత్ అయిషా రజిను వేరుగా ఉంచాలనే విషయాన్ని గూర్చి సలహా అడిగారు. హ్జ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. ఉసామా విషయానికి వచ్చినచో అతడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు హుజూర్ (స) గారి కుటుంబ సభ్యుల నిరపరాధం పక్షంలో సలహా ఇచ్చారు. వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి వైభవాన్ని గూర్చి దృష్టి యందుంచుకోని సమాధానం ఇచ్చారు. హ్జ్రత్ ఉసామా రజి ఇలా అన్నారు. హ్జ్రత్ ఆయిషా రజి గారు మీ పవిత్రమైన సతీమణి. వారిలో మేము మంచిని కాకుండా ఎలాంటి చెడును చూడలేదు. వారిలో మంచి కాకుండా చెడు ఏ మాత్రం లేదు అనియే మాకు తెలుసు. కావున వారిని విడిచిపెట్టే ప్రశ్నే లేదు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఉసామా రజి ఇలా అన్నారు. ఇది పూర్తిగా నిరాధారమైన ఆరోపణ మరియు పూర్తిగా అసత్యం అని అన్నారు. ఇక హ్జ్రత్ అలీ రజి విషయానికి వచ్చినచో వారు ఇలా సలహా ఇచ్చారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! అల్లాహ్ మీకు ఎలాంటి కొరతను విధించలేదు. వారు కాకుండా ఇంకా చాలా మంది స్త్రీలు ఉన్నారు. ముందుగా మీరు వారి సేవకురాలిని అడగండి. ఆ సేవకురాలు మీకు నిజాన్ని చెబుతుంది. హ్జ్రత్ అలీ రజి కొంత వరకు సందిగ్ధంలో పడ్డారు. హ్జ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బరీరాను పిలిపించారు. వీరు హ్జ్రత్ ఆయిషా రజి గారి సేవకురాలు. హుజూర్ (స) ఇలా అడిగారు. ఓ బరీరా! నిన్ను అనుమానస్పదము చేయునట్టి ఏదైన విషయాన్ని నీవు వారి రజి విషయంలో చూశావా?. అందుకు బరీరా ఇలా సమాధానం ఇచ్చింది. మిమ్ము సత్యతతో అవతరింపజేసిన దేవుని ప్రమాణం! నేను ఎన్నడు కూడ తప్పు పట్టునట్టి ఎలాంటి లోపాన్ని వారిలో చూడలేదు. నేను చూసిన దృశ్యం ఏమనగా, వారు యువతిగా ఉన్నందున ఇంట్లో పిండిని కలిపి, చూడమని తెలుపగా ఆ పిండిని వదిలి నిద్రపోయేవారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్నటు వంటి మేక వచ్చి ఆ కలిపిన పిండిని తిని వెళ్ళిపోయేది. అనగా గాఢమైన నిద్రలోకి వెళ్ళేవారు. నిర్లక్ష్యంగా ఉండేవారు. అంతకు మించి మరెలాంటి లోపం వారిలో లేదు. మరొక కథనములో ఈ విధముగా గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులలో ఒకరు నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిజాన్ని తెల్పుము ఆ సేవకురాలిని మందలించారు. ఎంతగా అనగా మరీ గ్రుచ్చి గ్రుచ్చి ఆ పదే పదే అడుగేవారు. అప్పుడు కూడ ఆ సేవకురాలు ఇలా సమాధానం ఇచ్చింది. అల్లాహ్యే పవిత్రుడు. అల్లాహ్ ప్రమాణం! నేను వారి విషయంలో ఎలాంటి చెడును వినలేదు, చూడలేదు. వారు స్వచ్ఛమైన మేలిమి బంగారము అని మాత్రమే నాకు తెలుసు. నేను ఎల్లప్పుడు వారిలో మంచినే చూశాను.

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆ౦ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్ ఆయిషా రజిను గూర్చి ఉమ్మే అయిమన్ను కూడ అడిగి తెలుసుకున్నారు. అందుకు వారు నేను నా కన్నులను, చెవులను ఇలాంటి విషయాల నుండి కాపాడుకుంటాను. నేను ఎల్లప్పుడు ఆయిషా రజిను గూర్చి మంచినే ఆలోచించాను. మంచి గుణగణాలనే తెలుసుకున్నాను అని సమాధానం ఇచ్చారు. హ్జ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా గురించి తమ పవిత్ర సతీమణి అయినా హ్జ్రత్ జైనబ్ బిన్త్ జహష్ రజిను కూడ అడిగి తెలుసుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్జ్రత్

జైనబ్ రజితో " బయట మాట్లాడుకుంటున్న విషయాలను గూర్చి నీకు ఎంత వరకు తెలుసు?, నీవు ఏమి అనుకుంటున్నావు?" అని అడిగారు. అందుకు వారు రజి " ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నేను నా కన్నులను, చెవులను ఇలాంటి విషయాల నుండి కాపాడుకుంటున్నాను. పైగా నేను సృహతోనే ఉన్నాను. సురక్షితముగా ఉన్నాను. నా కన్నులు కూడ బాగానే ఉన్నాయి. నా చెవులు కూడ బాగానే ఉన్నాయి. అల్లాహ్ ప్రమాణం! వారిలో మంచి తప్ప నాకేమియు తెలియదు . వారిలో నేను మంచినే చూశాను తప్ప మరేది కనిపించలేదు. " ఇలా సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. హజ్రత్ జైనబ్ రజి నా పట్ల కొంత మేరకు అసూయతో ఉన్నప్పటికి కూడ అల్లాహ్ తాలా తన నిష్టాపరత వలన వారిని కాపాడినాడు. అనగా వారు తప్పుగా మాట్లాడలేదు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. హజ్రత్ జైనబ్ రజి సోదరి హజ్రత్ హమ్నా గారు వారి కోసం నాతో తగువులాడేది. చివరికి ఆమే దయనీయస్థితికి చేరుకున్నది. ఆమేతో పాటు ఉన్న ఇతరులు కూడ దయనీయస్థితికి చేరుకున్నారు. అనగా వారు చాలా ధారుణంగా మరణించారు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలాతెలిపారు. అల్లాహ్ ప్రమాణం! ఏ వ్యక్తికి ప్రజలు కళంకం అంటగట్టాలని చూశారో అనగా సవ్వాన్ బిన్ ముఅత్తల్. ఆ వ్యక్తియే స్వయముగా ఇలా పలికేవారు. సుబ్‌హానల్లాహ్! నా ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి అల్లాహ్ ప్రమాణం! నేను ఏ మహిళకు చెందిన ఏ భాగాన్ని కూడ వస్త్రరహితముగా చూడలేదు. అనగా తాను ఎన్నడు ఏ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోలేదు అని అర్థం. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. ఆ తరువాత ఆ వ్యక్తి దైవ మార్గంలో వీరమరణంను పొందారు. అనగా ఎంతటి పుణ్యాత్ముడు అనగా చివరికి దైవ మార్గంలో వీరమరణంను పొందు స్థాయికి చేరుకున్నాడు.

అల్లామా ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా తెలిపారు. హజ్రత్ అబూ అయ్యూబ్ ఖాలిద్ బిన్ జైద్ అన్సారీ రజి గారి శ్రీమతి ఉమ్మే అయ్యూబ్ గారు తన భర్తను "ఓ అబూ అయ్యూబ్! ప్రజలు ఆయిషాను గురించి ఏమి మాట్లాడుతున్నారో నీవు విన్నావా?." అని అడిగింది. అందుకు వారు " హాఁ ! నేను కూడ విన్నాను. కాని అది మొత్తం అబద్ధం. " అని సమాధానం ఇచ్చి మరల "ఓ ఉమ్మే అయ్యూబ్! నీవు అలాంటి పని చేయగలవా? " అని అడిగారు. అందుకు ఉమ్మే అయ్యూబ్ " దేవుని ప్రమాణం! నేను ఇలాంటి పని చేయను. " అని సమాధానం ఇచ్చింది. అప్పుడు మరల అబూ అయ్యూబ్ రజి "అలాంటప్పుడు మరి ఆయిషా రజి నీ కంటే ఎన్నో రెట్లు వైభవంతురాలు, గుణవంతురాలు. అలాంటి మహిళ ఇలాంటి పనులు ఎందుకు చేస్తుంది?. " అని అన్నారు.

సహి బుఖారిలో ఈ విధముగా గలదు. ఆ సమయంలో ఒక అన్సారీ వ్యక్తి ఇలా దుఆ చేశాడు. " ఓ అల్లాహ్! నీ పవిత్రుడవు. ఈ మాటలను మాట్లాడడం మాకు అంత మంచిది కాదు. ఓ అల్లాహ్! నీవు పవిత్రుడవు. ఇది చాలా పెద్ద నిందారోపణ. " ఇది కూడ బుఖారికి చెందిన కథనము.

బుఖారి విశ్లేషకులు అల్లామా ఇబ్నే హాజర్ ఇలా పేర్కొన్నారు. ఈ విషయాన్ని అబూ అయ్యూబ్ అన్సారీ రజి తెలిపారు. హజ్రత్ ఉబైబిన్ కాఅబ్ ఈ కథనాన్ని ఉల్లేఖించారు. వారు ఈ కథనాన్ని తన భార్య హజ్రత్ ఉమ్మే తుఫైల్ రజికు వినిపించారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి ఆ రోజునే నిశ్చయించుకున్నారు. హుజూర్ (స) అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ విషయంలో చాలా చిరాకు పడ్డారు. ఆ సమయంలో హుజూర్ (స) మెంబర్‌పై ఉన్నారు. హుజూర్ (స) ఇలా అన్నారు. ఓ ముసల్మానులారా! నాకు మరియు నా కుటుంబ సభ్యులకు బాధను కల్గించిన వ్యక్తి నుండి నన్ను ఎవరు కాపాడుతారు?.అల్లాహ్ ప్రమాణం! నేను నా కుటుంబీకులలో మంచినే చూశాను. పైగా అతడు మరొక వ్యక్తిని గూర్చి కూడ తప్పుగా మాట్లాడినాడు. నిజానికి అతనిలో అనగా సఫ్వాన్ బిన్ ముఅత్తల్ కూడ నేను మంచినే చూశాను. అనగా ఆ వ్యక్తి విషయంలో కూడ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను అతనిలో మంచినే చూశాను అని సాక్ష్యాన్ని ఇచ్చారు. అతడు నా ఇంటికి నాతో పాటు మాత్రమే వచ్చేవాడు కాని ఒంటిరిగా ఎన్నడు రాలేదు. నేను ఏ ప్రయాణం చేసిన అతడు నాకు తోడుగా వస్తుండేవాడు.

హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. అందుకు అబ్దే అష్‌హల్ తెగకు చెందిన హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజి నిలబడినాడు. మరికొందరి దృష్టిలో హజ్రత్ ఉసైయ్యద్ బిన్ హుజైర్ రజి నిలబడినట్లుగా వ్రాసారు. ఆపై ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నేను మిమ్ములను కాపాడుతాను. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల ముందు తమ బాధను, దు:ఖాన్ని, ఆవేదనను, చింతనను వ్యక్తపర్చినప్పుడు ఈ వ్యక్తి నిలబడినాడు. మీరు పై తప్పుడు ఆరోపణలు చేయువ్యక్తి నుండి నేను మిమ్ములను కాపాడుతాను. మీ కుటుంబీకుల ద్వారా మిమ్ములను అతడు బాధిస్తున్నాడు. ఒకవేళ అతడు ఔస్ తెగకు చెందిన వాడైనచో నేను అతని తల నరికి తీసుకవస్తాను. ఒకవేళ అతడు మా సోదరుల తెగ అయినా ఖజ్‌రజ్ తెగకు చెందినవాడైనచో మీరు మాకు ఎలాంటి ఆదేశాన్ని ఇచ్చిన అందుకు అనుగుణముగా తూచా తప్పకుండా నడుచుకుంటాము అని విన్నవించు కున్నాడు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. ఖజ్‌రజ్ తెగలో నుండి ఒక వ్యక్తి నిలబడినాడు. హస్సాన్ రజి తల్లి అతనికి ఆ తెగకు చెందిన ఉపశాఖలో ఉన్నటు వంటి తన పిన్నాన్న కూతురు (సోదరి) అవుతుంది. ఆ వ్యక్తి పేరు సఅద్ బిన్ ఉబాదహ్. పైగా అతడు ఖజ్‌రజ్ తెగకు చెందిన నాయకుడు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. అతడు అంతకు ముందు చాలా మంచివాడు. కాని తెగతత్వం అతనిని రెచ్చ గొట్టింది. అతడు సఅద్ తో ఇలా అన్నాడు. సఅద్ ఎప్పుడైతే ఆ మాట పలికినాడో అప్పుడే ఈ వ్యక్తి నిలబడి, సఅద్ మాటను ఖండించాడు. అనగా అల్లాహ్ ప్రమాణం! నీవు తప్పుగా మాట్లాడినావు. నీవు అతనిని హత్య చేయలేవు. అతనిని హత్య చేసేంత శక్తి నీకు లెదు. ఒకవేళ అతడు మీ తెగలో ఉన్నట్లయితే అతనిని హత్య చేయడానికి మీరు ఏ మాత్రం ఇష్టపడేవారు కాదు. హజ్రత్ ఉసైయ్యద్ బిన్ హుజైర్ నిలబడినాడు. ఈ వ్యక్తి సఅద్ పిన్నాన్న కుమారుడు. అతడు సఅద్ బిన్ ఉబాదహ్‌తో ఇలా అన్నాడు. నీవే తప్పుగా మాట్లాడుతున్నావు. అల్లాహ్ ప్రమాణం! మేము అతనిని తప్పకుండా చంపివేస్తాము. మీరు కపట విశ్వాసులు. కపట విశ్వాసుల వలే తగాద పడుతున్నారు. అనుచరులలో కూడ ఈ విషయంలో పరస్పరం తగువులాడు కోవడం ప్రారంభమైనది. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. అప్పుడు ఇరుతెగలవారు అనగా ఔస్ మరియు ఖజ్‌రజ్ వారు ఆవేశానికి లోనైనారు. ఒకరితో ఒకరు పోరాడుకునే స్థితికి చేరబోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మెంబర్‌పై నిలబడి ఉన్నారు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని పదే పదే ఓదార్చుతూ ఉన్నారు. చివరికి వారు శాంతించారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ మౌనంగా ఉండిపోయారు.

హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. నేను ఆ రోజు మొత్తం ఏడుస్తూనే కూర్చున్నాను. నా కన్నీరు ఆగలేదు. నాకు నిద్రపట్టలేదు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. నా తల్లి దండ్రులు కూడ నా వద్ద ఉన్నారు. నేను అలా రెండు రాత్రులు ఒక పగులు ఏడుస్తూనే ఉన్నాను. నా కన్నీరు ఆగలేదు, నాకు నిద్రపట్టలేదు. చివరికి ఇలా ఏడుస్తూ ఉన్నట్లయితే నా కాలేయాన్ని ముక్కలు చేస్తుందనే భావన కల్గింది. ఆ సమయంలో నా తల్లి దండ్రులు కూడ నా ప్రక్కనే కూర్చోని ఉన్నారు. ఒక అన్సారీ మహిళ నా వద్దకు రావడానికి అనుమతిని కోరింది. నేను అనుమతిని ఇచ్చాను. ఆమే వచ్చి కూర్చున్నది. ఆపై నాతో పాటు ఆమే కూడ ఏడవడం ప్రారంభించినది. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. మేము అలా ఏడుస్తూ ఉండగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా వద్దకు వచ్చారు. హుజూర్ (స) మాకు సలాంలు తెలిపారు. ఆ తరువాత కూర్చున్నారు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గతంలో నా ప్రక్కన కూర్చున్నట్లుగా కూర్చోలేక పోతున్నారు. అనగా ఈ ఘటన చోటు చేసుకున్న తరువాత నుండి నా ప్రక్కన కూర్చోలేక పోతున్నారు. దూరం నుండే సలాంలే తెలిపేవారు, ఆరోగ్యం గూర్చి అడిగి తెలుసుకునేవారు. ఆపై వెళ్ళిపోయేవారు. మరల ఇలా తెలిపారు. హుజూర్ (స) ఒక నెల రోజుల వరకు అలాగే వ్యవహరించారు. అనగా ఒక నెల రోజుల పాటు ఇలా దూరం నుండే పలకరించేవారు. అప్పటి వరకు హుజూర్ (స)కు నా విషయంలో ఎలాంటి దైవవాణి కూడ అవతరించ లేదు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చి కూర్చున్న సమయంలో తష్షహుద్ చదివారు, ఆ తరువా ఇలా అన్నారు. ఓ ఆయిషా ! చూడు. నీ గురించి ఇలాంటి విషయాలు చెప్పుకోవడం నాకు తెలిసింది. ఒకవేళ నీకు ఏ పాపం తెలువనిచో అల్లాహ్ తాలా నీ సత్యతను బహిర్గతం చేస్తాడు. ఒకవేళ నీ నుండి ఏదైన పొరపాటు జరిగినచో నీవు అల్లాహ్‌ను క్షమాపణలు కోరుకొనుము. అల్లాహ్ సన్నిధిలో ప్రాయశ్చిత్తం చేసుకొనుము. ఎందుకనగా దాసుడు తన తప్పును ఒప్పుకొని, ప్రాశ్చాత్తపం చెందినచో అల్లాహ్ తన దాసున్ని కరుణా దృక్పథంతో క్షమిస్తాడు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మాటలను పూర్తి చేసిన తరువాత ఆ మాటలు విన్నందున నా కన్నీరు ఆగిపోయింది. ఎంతగా అనగా నా కంటి నుండి ఒక్క చుక్క కూడ కారలేదు. నేను నా తండ్రి అబూబకర్ రజితో ఇలా అన్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నా వైపు నుండి

వారు (స) మాట్లాడిన మాటకు సమాధానం ఇవ్వండి. అందుకు నా తండ్రి అల్లాహ్ ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాటలకు ఎలాంటి సమాధానం ఇవ్వాలో నాకు తెలియడం లేదు అని అన్నారు. అప్పుడు నేను నా తల్లితో ఇలా అన్నారు. హుజూర్ (స) మాట్లాడిన మాటలకు నీవైనా నా తరుపున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సమాధానం ఇవ్వుము అని వేడుకున్నాను. అందుకు నా తల్లి కూడ అల్లాహ్ ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి సమాధానం ఇవ్వాలో నాకు తెలియదు అని నాతో అన్నది. నా తల్లి కూడ పై విధముగానే సమాధానం ఇచ్చింది. మరల ఇలా తెలిపారు. ఆ తరువాత నేనే సమాధానం ఇచ్చాను. నేను ఒక నవయువతిని. ఖుర్ఆన్ అవగాహన నాకు ఎక్కువగా లేకుండెను. నేను ఇలా అన్నాను. అల్లాహ్ ప్రమాణం! మీరు ఇలాంటి మాటాలను విన్నట్లుగా నాకు కూడ తెలుసు. ఆ మాటలు మీ మనస్సులో నాటుక పోయాయి. అందువలనే నేను తప్పు చేసి ఉండవచ్చునని, ఆ ఆరోపణలు నిజమై ఉండవచ్చునని మీరు ఆలోచించుచున్నారు. కావున ఒకవేళ మీతో " నేను అమాయకురాలిని, ఎలాంటి తప్పు చేయలేదు" అని చెప్పినా కూడ మీరు నా మాటను నమ్మే స్థితిలో లేరు. ఒకవేళ నేను మీతో " చేయని పనిని చేసినట్లుగా ఒప్పుకున్నచో, నిజానికి నేను ఏ తప్పు చేయలేదని అల్లాహ్‌కు వాస్తవం తెలుసు అప్పుడు మీరు నన్ను సత్యవంతురాలిగా భావించి, ఈమే తప్పు చేసింది కాని ఇప్పుడు ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నది అని మాట్లాడుకుంటారు. మరల ఇలా తెలిపారు. నేను ఇలా అన్నాను అల్లాహ్ ప్రమాణం!. నేను నా కొరకు మరియు మీ కొరకు యూసుఫ్ (అ) తండ్రి గారి ఆదర్శమునే ఉదాహరణగా తీసుకుంటున్నాను. అనగా నా వద్ద యూసుఫ్ అలైహిస్సలాం గారి ఉదాహరణను ఇచ్చారు. వారు (అ) ఇలా అన్నారు. ఫసబ్రున్ జమీలున్ వల్లాహుల్ ముస్తఆను అలా మా తసిఫూన్. అనగా ఇప్పుడు పూర్తిగా సహనంను పాటించడమే నాకు ఉత్తమం. ఇక మీరు మాట్లాడే మాటల విషయానికి వచ్చినచో వాటిని పరిష్కరించమని అల్లాహ్‌ను సహాయం అర్జించడం సరైనది. అతని సహకారమునే కోరవలెయును. మరల ఇలా తెలిపారు. ఈ సమాధానం ఇచ్చిన తరువాత నేను ప్రక్కకు తిరిగి నా మంచంపై నేను పడుకున్నాను. నేను పవిత్రురాలిని అని అల్లాహ్‌కు తెలుసు. పైగా అల్లాహ్‌యే నా పవిత్రతను గూర్చి సాక్ష్యాన్ని బహిర్గతం చేస్తాడు అని బలంగా నమ్మినాను. కాని అల్లాహ్ ప్రమాణం! అల్లాహ్ నా గురించి దైవవాణి అవతరింప జేస్తాడని, ఆ సూక్తులు పఠించబడుతాయని నేను భావించలేదు. అల్లాహ్ తాలా నా విషయంలో దైవవాణి అవతరింపజేయు అంతని స్థాయి నాకు లేదని నేను భావించాను. కాని అల్లాహ్ తాలా ఏదేని కల రూపంలో గాని, ఇతర మార్గాల ద్వారా గాని నా పవిత్రతను చాటిచెప్పును అని గట్టిగా విశ్వసించాను. అల్లాహ్ తాలాయే ఆ హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నా పవిత్రతను గూర్చి తెలియజేయును కాని నా గురించి ఖుర్ఆన్ కరీం సూక్తుల అవతరించవు అని నమ్మినాను. మరల ఇలా తెలిపారు. అల్లాహ్ ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తాము కూర్చున్న చోటు నుండి నిలబడక ముందే, ఆ సమయంలో ఇంట్లో ఉన్నవారిలో ఏ ఒక్కరు కూడ ఏ మాత్రం కదలక ముందే హుజూర్ (స) పై దైవవాణి అవతరించినది. హుజూర్ (స) పై తీవ్రమైన స్థితి వచ్చిపడింది. ఇలాంటి స్థితి దైవవాణి సమయంలో నే వస్తుంది. ఎంతగా అనగా హుజూర్ (స) శరీరం నుండి చెమచుక్కలు ముత్యాల వలె రాలుతున్నాయి. నిజానికి అది తీవ్రమైన చలి కాలం. అయినా కూడ హుజూర్ (స) పై అవతరించుచున్న దైవవాణి శక్తి వలన హుజూర్ (స) శరీరం నుండి ఈ చెమట చుక్కలు కారుతున్నాయి.

సీరత్ ఇబ్నే హష్షామ్‌లో ఇలా గలదు. హ(జత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. హుజూర్ (స)కు దుప్పటిని కప్పినారు. తల క్రింద చర్మంతో తయారు చేసిన దిండును పెట్టారు. నాకు ఆ స్థితిని గూర్చి తెలిసినందున ఆ స్థితి ఏర్పడినప్పుడు నేను అందుకే ఎలాంటి ఆందోళనకు గురి కాలేదు. పైగా నేను నిరపరాధిని అనే విషయం నాకు బాగా తెలుసు. హ(జత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. దైవవాణి అవతరిస్తున్నదనే విషయం నాకు అర్థమైపోయింది. కావున నాకు ఎలాంటి ఆందోళన కలుగలేదు. పైగా నేను ఎలాంటి తప్పు చేయలేదని నాకు తెలుసు. ఒకవేళ ఆ స్థితి దైవవాణికి చెందినదే అయినచో అల్లాహ్ తాలా తప్పకుండా నా సత్యతను బహిర్గతం చేస్తాడు. అల్లాహ్ తాలా నాపై ఎలాంటి దౌర్జన్యం చేయదు. ఇక నా తల్లిదండ్రుల విషయానికి వచ్చినచో, నా తల్లి దండ్రుల పరిస్థితిని చూసినచో ఎవరి చేతిలో నా ప్రాణాలు ఉన్నాయో అట్టి దైవ ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఉన్నటు వంటి దైవవాణి స్థితి పూర్తి కాకముందే నా తల్లిదండ్రులు ప్రాణాలు విడిచేంత భయాందోళనలకు గురైనారు. నా తల్లి దండ్రులు ఇరువురు చాలా భయపడ్డారు. అనగా ప్రజలు చేసిన ఆరోపణలు నిజమనని, ఆరోపణలు చేయు వారి మాటలు సరైనవే అని ఎక్కడ అల్లాహ్ తాలా సూక్తులను అవతరించుతాడో అని భయపడ్డారు. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి స్థితి ముగియగానే, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చున్నారు. తమ నోసటిపై ఉన్నటు వంటి చెమట చుక్కలను తూడ్చుకున్నారు. హ(జత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై నుండి దైవవాణి స్థితి పూర్తిగా దూరమైన తరువాత హుజూర్ (స) చిరునవ్వు చిందించారు. మొట్ట మొదటగా హుజూర్ (స) పలికిన మాట ఓ ఆయిషా ! అల్లాహ్ తాలా నిన్ను నిరపరాధిగా ప్రకటించాడు. హ(జత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు. అప్పుడు నా తల్లి నాతో ఇలా అన్నది. లేమ్ము! హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనుము. అందుకు నేను "లేదు! అల్లాహ్ ప్రమాణం! నేను హుజూర్ (స) సన్నిధికి చేరుకోను. ఎందుకనగా నేను వైభవోపేతుడైన అల్లాహ్‌ను కాకుండా మరెవరిని ప్రశంసించను " అని సమాధానం ఇచ్చాను. హ(జత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఈ సూక్తిని అవతరించాడు. అనగా ఇన్నల్లజీన జాఊ బిల్ ఇఫ్‌కి ...నిశ్చయముగా ఆ ప్రజలు చాలా పెద్ద నిందారోపణ చేశారు. ఇవి మొత్తం 10 సూక్తులు. అన్నూర్ అధ్యాయమునకు చెందిన 12 నుండి 21 వ సూక్తి వరకు ఉన్నాయి. హ(జత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఇలా అన్నారు. పేదరికం మరియు సాన్నిహిత్యం వలన ముస్తఅ బిన్ అసాసకు ఖర్చులు చెల్లించేవారు. నిందారోపణలు చేయువారిలో ఈ ముస్తఅ కూడ ఉన్నాడు. అతని ఖర్చు మొత్తం హ(జత్ అబూబకర్ రజి భరించేవారు. ఎప్పుడైతే అల్లాహ్ తాలా నా పవిత్రతను చాటిచెప్పినాడో, అప్పుడే హ(జత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! అతడు ఆయిషా ను గూర్చి ఇలా ఆరోపణలు చేసినందున నేను ఇకపై అతని ఖర్చును ఏ మాత్రం చెల్లించను. అందుకు అల్లాహ్ తాలా ఈ సూక్తి అవతరింపజేశాడు. వలా యతలి ఊలూల్ ఫజ్‌లి మన్‌కుం వస్సఅతి అనగా మీలో ధార్మిక పరంగా, ప్రాపంచిక పరంగా ప్రాధాన్యతను కల్గిన వారు మరియు సంమృద్ధి కల్గినవారు ఇలాంటి ప్రమాణాలు చేయకూడదు. .. ఘఫూరుర్ రహీం వరకు అవతరించింది. అనగా చాలా ఎక్కువగా క్షమించేవాడు. చాలా ఎక్కువగా కరుణించేవాడు. ఈ సూక్తి అవతరించిన వెంటనే హ(జత్ అబూబకర్ సిద్దీఖ్ రజి " ఎందుకు కాదు " అని పలికారు. అనగా ముందుగా ఖర్చు చేయను అని ప్రమాణం చేశారు. ఆ తరువాత సూక్తులు అవతరించగానే ఎందుకు కాదు, అల్లాహ్ తాలా నా తప్పులను క్షమించాలనే నేను కోరుకుంటున్నాను అని పలికారు. అలా ముస్తఅ ఖర్చును గతంల భరించినట్లుగానే మరల భరించడం ప్రారంభించారు. అంతేగాకా, అల్లాహ్ ప్రమాణం! నేను ఖర్చు చేయడంను ఎన్నడు నిలిపివేయను అని పలికారు.

(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ హదీసుల్ ఇఫ్‌ఖ్, కథణము 4141, కితాబుతఫ్సీరే హదీస్ 4750,4757, కితాబుల్ ఎహ్‌తసామ్ బిల్ కితాబ్ హదీస్ 7370)(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్ పేజి 675-677, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(ఫ్రాంగ్ సీరత్ పేజి 183, జవార్ అకాడమీ కరాచీ)(ఇమ్మిఅల్ అసమాఅ సంపుటి 1, పేజి 214, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)(హదీస్సఆరి ముఖద్దమ ఫతహుల్ బారీ, షరఅ సహీ బుఖారి 498-499, ఖదీమీ కుతుబ్ ఖానా కరాచీ)

ఇది ఆ ఉఫఖ్ కుచెందిన ఘటనను గూర్చిన కొంత మేరకు వివరణ. మిగిలిన అంశాలను గూర్చి ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించుతాను. ఈ రోజు నేను మరల దుఆల వైపు మీకు శ్రద్ధను కల్పిస్తున్నాను. బంగ్లాదేశ్‌కు చెందిన అహ్మదీయుల కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారి పరిస్థితులను త్వరగాఆ చక్కదిద్దును గాకా! పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారి పరిస్థితులు కూడ త్వరగా చక్క దిద్దును గాకా! పీడితు ఫలస్తీనీయుల కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారి పరిస్థితిపై కరుణించుగాకా!. ముస్లిం దేశాల కోసం కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారి నాయకులు బుద్ధిని ప్రసాదించుగాకా!. వారి నాయకులు ప్రజల హక్కులను చెల్లించువారలు అవుదురు గాకా!. దౌర్జన్యం చేయు వారు కాకుందురు గాకా!. ఎందుకనగా వారు చేస్తున్న దౌర్జన్యం వలనే ముసల్మానులపై దౌర్జన్యం చేయాలనే ధైర్యం శత్రువులలో కూడ ఏర్పడుతుంది. ఎందుకనగా వీరే పరస్పరం హక్కులు చెల్లించుకోరు, అలాంటప్పుడు మా నుండి ఎలా హక్కులను ఆశించుతారు అని వారికి తెలుసు. మొత్తానికి అల్లాహ్ ముస్లిం సమాజంను కరుణించుగాకా!. ఆమీన్.

**(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 6 సెప్టెంబర్ 2024, పేజి 2-5)**

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

## హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు గారి అమెరికా పర్యటన: 2018

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ పర్యటనల వలన ఎన్నో సానుకూల ప్రభావములు వెలువడుతాయి. తమవారితో పాటు ఇతరులతో ఏర్పడు అనుబంధములు మరియు జమాఅత్ వ్యవస్థతో పాటు అనేక విషయములను ప్రత్యక్షంగా చూచినందున వివిధ విషయములను గురించి నాకు కూడ అవగాహన కలుగుతుంది.

మూడూ పెద్ద లాభములు చేకూరును. (1) భేటీలు, మస్‌జిద్‌ల ప్రారంభోవత్సము లేదా వేడుకలు మొదలగు వాటి ద్వారా ఈ దేశములలో విద్యావంతుల శ్రేణి, పలుకుబడి గల ప్రజలతో సత్సబంధములు ఏర్పడును. (2) రెండవ విషయము మీడియా ద్వారా ఇస్లాం, అహ్మదియ్యత్ పరిచయం, నిజమైన బోధన ప్రజలకు అందును. (3) మూడవ పెద్ద విషయమేమనగా జమాఅత్ సభ్యులతో వ్యక్తిగత సంబంధము, పరిచయం ఏర్పడును. తద్వారా వారి విశ్వాసము, వినమ్రత వారి మధ్య ప్రేమాభిమానాలు, సోదరభావం పెరిగిపోవును. వర్తమాన ఖలీఫాను జమాఅత్ సభ్యులు ప్రత్యక్షముగా కలుసుకోవడం వలన, చూడడం వలన, సంభాషణలు ఆలకించడం వలన వారిలో అసాధారణమైన మార్పు ఏర్పడుతుంది, మనోభావాలు కూడ పటిష్టమగును. వారి దేశాల పరిస్థితులను బట్టి వారికి ప్రత్యక్షముగా జుమా ప్రసంగాలలో విలువైన సూచనలు ఇవ్వడం జరుగుతుంది.

ఈ పర్యటనలో భాగంగా అమెరికాలో మూడు మస్‌జిద్‌లను ప్రారంభించు అనుగ్రహము లభించెను. అల్లాహ్ తాలా ఆయా మస్‌జిద్‌లను నమాజ్ సల్పువారితో ఎల్లప్పుడు నింపియుండును గాక!, జమాఅత్ సభ్యుల విశ్వాసం, వినమ్రతలను పెంపొందించును గాక!. నేను ఎక్కడికి వెళ్ళినా అనగా ఫెలాడెల్ఫియా, హేవోస్టన్, వాషింగ్‌టన్ మొ॥నవి అక్కడి యువకులు, స్త్రీ, పురుషులు తమ అధిక సమయమును మస్‌జిద్‌లలోనే గడిపినారు. మీరు పర్యటించడం వలన త్వరత్వరగా మస్జిద్‌కు చేరుకోవాలని పిల్లలు పదే పదే హంగామా చేసేవారని పిల్లల తల్లిదండ్రులు, ఇతర బంధువులు నేటికి కూడ నాకు లేఖలు వ్రాస్తున్నారు. దీనితో ఖిలాఫత్‌తో వారికి గల అనుబంధము బహిర్గతమయ్యేది. అందుకే వారు మస్‌జిద్‌నకు వచ్చి అధిక సమయము మస్‌జిద్‌లోనే గడిపేవారు.

ఈ సంవత్సరము అమెరికాలో పౌరసత్వం పొందుటకు, మరియు వలస వాదులుగా చేరుకున్న వారిలో పాకిస్తాన్ అహ్మదీయుల సంఖ్య అధికముగా ఉన్నది. వీరందరు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ మలేషియా, థాయిలాండ్, శ్రీలంక, నేపాల్ మొ॥లగు దేశాల నుండి ఇక్కడికి చేరుకున్నారు. వారిని కలుసుకున్నప్పుడు మనస్సు ఎంతో ఉద్వేగంనకు గురిఅవుతుంది.

అల్లాహ్ తాలా వీరందరికి ఇక్కడ సౌకర్యాలు కల్పిస్తూనే ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నివ్వాలనే ఆలోచన ఎల్లప్పుడు అధికముగా ఏర్పడునట్లు, మరియు ఈ రంగుల ప్రపంచములో తలమునకలు కాకుండా చేయుగాక!

నేనిప్పుడు పర్యటనలను గూర్చి ప్రస్తావించెదను. నిజానికి అమెరికా రాజకీయ నాయకులు , విద్యావంతల శ్రేణి, సామాన్య ప్రజలు కూడ అధికశాతం మంచి విషయమును విని ప్రోత్సహింతురు. ఇస్లాం స్వచ్ఛమైన బోధన వారికి చేరలేదు. సందేశము అందినవారు, జమాఅత్‌తో సంబంధము గల వారు ఇస్లాం గురించి సదాభిప్రాయం కలిగివున్నారు. కావున ఇస్లాం స్వచ్ఛమైన సందేశమును అమెరికాతో పాటు ప్రపంచములో కూడ సరైన పద్ధతిలో వ్యాపింపజేయుటకు తీవ్రంగా శ్రమించుట మన కర్తవ్యము. ఇస్లాం సందేశము ముస్లిమేతరులకు కనువిప్పు కల్పించడమే గాకుండా, ఇస్లాం సౌందర్యాన్ని, శాంతియుత బోధనలను బహిర్గతమొనర్చును. ఫలితముగా మన సందేశముతో ముస్లిమేతరులకు ఇస్లాం బోధన తెలిసినట్లే అహ్మదీయులు కాని ముస్లిములకు కూడ నిజమైన ఇస్లాంను గూర్చి తెలిసిపోవును. అహ్మదీయులు కాని ముస్లిములు మనతో ఇస్లాం అందమైన బోధనను విన్నప్పుడు మనము ఎలాంటి సంకోచానికి గురి కాకూడదని వారికి కూడ ఆత్మస్థైర్యం లభిస్తుంది. ఇలా చాలా చోట్ల అనుభవం కల్గినది. అమెరికాలో కూడ అనుభవం కల్గినది. ఈ విషయాన్ని వారు కూడ అంగీకరించారు. వాస్తవానికి ప్రపంచ సమస్యల పరిష్కారము ఇస్లాం ద్వారనే లభించును. ఇస్లాం ద్వారనే ప్రపంచ శాంతి సామరస్యతలు నెలకొనును. సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి కూడ ఇస్లాం మార్గం చూపును. ఇస్లాం అందమైన బోధనను మీరు ఎంతో గొప్ప రీతిలో వెల్లడిస్తారని అహ్మదీయులు కాని ముస్లిములు కూడ అభిప్రాయపడ్డారు. ముస్లిమేతరులు ఈ సందేశాన్ని ఆలకించి ఆశ్చర్యమును వ్యక్తపరుస్తారు. పైగా ఇవే ఇస్లాం బోధనలైనచో నిశ్చయముగా ఇస్లాం ధర్మమే విజయం సాధించునని తమ అభిప్రాయాలను కూడ వ్యక్త పర్చుచున్నారు. పలువురు అతిథుల విశ్వాస భరిత అభిప్రాయాలను ప్రస్తావించెదను.

ఫెలాడెల్ఫియాలో మస్‌జిద్ బైతుల్ ఆఫియత్ ప్రారంభోత్సవ సమావేశంలో ప్రముఖులు డ్వాయిట్ ఎవన్స్ అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు. వారు ఎంతో మర్యాదపూర్వకముగా నన్ను ఆహ్వానిస్తూ ఇట్లనిరి. ఈ పెద్ద నగరములో నేను మీకు స్వాగతం పలుకుచున్నాను. అన్నా చెల్లల వంటి ఆప్యాయత గల నగరమిది. ఫెలాడెల్ఫియా పాలక వర్గము తరపున నేను ముస్లిం కమ్యునిటికి చెప్పదలచినదేమనగా మీ శాంతియుత సందేశమునకు స్వాగతం పలుకుచున్నాను. మరల వారట్లనిరి. కొందరు అమెరికన్‌లు గత సంవత్సరము ఇస్లాంకు వ్యతిరేకముగా తమ అభిప్రాయాలను తెల్పినారు. కాని ఇక్కడి అధిక జనాభ మీకు స్వాగతం పలుకుతుందని నేను ఈ సందర్భమున మీకు తెలియజేయుచున్నాను. మేము మీకు తోడుగా వున్నాము. ద్వేషము, అసూయ, తీవ్రవాదమునకు వ్యతిరేకంగా మేము నిలబడినాము. మరల వారు తమ వ్యక్తిగత అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి. శాంతిని స్థాపించుకొనుటకు మీరు ఎంతో గొప్ప సందేశమందించిరి. దురదృష్టం కొలది నేడు మేము ఈ అమెరికాలో చీకటి జీవితంను కొనసాగిస్తున్నాము. ఇలాంటి సందర్భములో ఈ సందేశమునకు ఎంతో ప్రాధాన్యత సంతరించును. కావున ముస్లిం కమ్యూనిటి కేవలం అమెరికాకే కాకుండా ప్రపంచ మంతటికి ఎంతో ముఖ్యమో మనకు అర్థమవుతుంది. భవిష్యత్తులో కూడ మనకు నమ్మకం, శాంతియుత జీవనమే కావలెను. ఫెలాడెల్ఫియా లో గల ధార్మిక స్వేచ్ఛ ఎంతో విలువైనది. అంతేగాకా ఫెలాడెల్ఫియాలో అన్ని ధర్మాల వారు స్వేచ్ఛగా వ్యవహరించవచ్చునని గతంలో ఒప్పందం కూడ జరిగినది. ఇదొక అద్భుత అవకాశం. ఈ అవకాశం వలనే మీరు ఇక్కడ ఒక అద్భుత మస్జిద్‌ను నిర్మించుకున్నారు.

ఇవి వారి ఆలోచనలు. అక్కడికి మేయర్ మరియు ఇతర రాజకీయ నాయకులు కూడ వచ్చారు. అనంతరం మేయర్ జాన్ కేని గారిట్లనిరి. మత స్వేచ్ఛ అనేది ఈ నగర ప్రాథమిక సూత్రములలో ఒకటని ఫెలాడెల్ఫియా నగర చరిత్ర మనకు తెలుపుచున్నది. ఈ నగరము దీని ఆధారముగనే నిర్మించబడెను. నిస్సందేహంగా మనము విభిన్న జాతులకు, వంశములకు చెందిన వారమైనను ఈ నగరము ప్రతి ఒక్కరికి స్వాగతం పలుకును. అందుకే మనము కలిసి మెలిసి పని చేయవలెను, పరస్పరం ఒకరు మరొకరిని గౌరవించుకోవలెను. మనము కలిసి వుండగలమని, మన సమస్యలను, మన పిల్లల సమస్యలను తుది ముట్టించగలమని ప్రపంచానికి చాటి చెప్పుదాం. ఇదే అసలైన ఇస్లాం బోధన. ఈ బోధనలను ఇతరులు అలవర్చుకొనుచుండగా ముసల్మానులు మాత్రం మర్చిపోతున్నారు.

మరల ఈ కార్యక్రమములో ఒక న్యాయమూర్తిగారు హెర్రి షివార్టజ్ పాల్గొన్నారు. వారిట్లనిరి. నేను ఈ జమాఅత్‌ను గత 25 సంవత్సరాలుగా పరిశీలిస్తున్నాను. ఇక్కడి జమాఅత్ అధ్యక్షుల వారితో అనేక సార్లు డిన్నర్‌చేస్తూ కూడ అనేక సమస్యలపై చర్చించుకోవడం జరిగింది. నేను ప్రసంగించిన తరువాత మరల వారిట్లనిరి. ఈ సందేశం ఎంతో ప్రేమానురాగాలతో కూడినది, ఐక్యమత్యమును పెంపొందించునది. ఈ సందేశమును అర్థం చేసుకున్నచో మనమందరము ఎంతో ఆనందముగా జీవించగలము.

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



మరొక ఆఫ్రికన్ నూతన ముస్లిం సోదరుడు ఇలా తెలిపెను. ఇక్కడ మస్జిద్ చాలా అవసరం. ఇదెంతో చక్కటి కేంద్రముగా ఏర్పడింది. సమాజాన్ని చక్కదిద్దుటకు కనీసం 10 సంవత్సరాలు పడుతుందని చెప్పుకొస్తుంటారు. కాని నేను కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే సమాజం చక్కబడడను గుర్తించాను. సంకల్ప బలమున్నచో కలసికట్టుగా పని చేయవచ్చునని ఈ అంశమే నిరూపిస్తున్నది. నేను ప్రసంగించిన తరువాత మరల వారిట్లనిరి. ఇదెంతో అద్భుత సందేశం. మీ ప్రతి మాట హృదయమును ప్రభావితం చేసింది. వీరు అహ్మదీయులు కారు, కేవలం ఇస్లాంను మాత్రమే స్వీకరించారు.

మరల ఆఫ్రికాకు చెందిన అమెరికన్ మహిళ తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. ఈ ప్రసంగం ద్వారా నేను ఎంతో నేర్చుకోగలిగాను. ఇకపై దీనిని మనమందరం మన జీవిత భాగముగా మల్చుకుంటామని ఆశిస్తున్నాను. ఒకవేళ మనము వీటిని ఆచరించినచో మనము సన్మార్గంలో నడిచిన వారమవుతాము. వీరు కూడ అహ్మదీయులు కారు.

మరల హానియా అనే మహిళ తమ అభిప్రాయమును ఈ విధముగా తెల్పిరి. మీరు అందిస్తున్నటు వంటి ఈ సందేశం ద్వారా ఇస్లాంకు వ్యతిరేకముగా వ్యాపింపజేస్తున్న ద్వేషాన్ని రూపుమాపిన వారగుదురు. ఇక్కడ ముసల్మానుల ఒక కేంద్రము ఏర్పడడం నిజముగా నాకు ఆనందముగా ఉన్నది. ప్రజలలో ఇస్లాం పట్ల ద్వేషం గలదు. ఇది మంచిది కాదు. మీ సందేశం ఆలోచింప జేస్తుంది. ఈ సందేశం విస్తృతముగా విస్తరించాలని ఆశిస్తున్నాను. అమెరికా ప్రజలు ఇస్లాం వాస్తవమును గుర్తించాలి.

ఒక స్థానిక కౌన్సిలర్ మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమములో పాల్గొనిరి. వారిట్లనిరి. మీ ప్రేమపూర్వక సందేశం ఎంతో అవసరమున్నది. ప్రస్థుత తరుణంలో మీ శాంతి సందేశము ఎంతో అవసరముండెను. నేను ఇక్కడికి రావడం ఎంతో అదృష్టముగా భావిస్తున్నాను. ఈ మస్జిద్‌ను నా కన్నుల ముందు నిర్మించదంను నేను చూశాను. ఇక్కడ నిర్మించిన ఈ మస్జిద్ ఇక్కడి వారందరికి శుభములను చేకూర్చుగాక! కనుక ఈ సందేశము చాలా ప్రాముఖ్యతను సంతరించుకొనెను. ఇరుగు పొరుగు వారికి చేదోడు వాదోడుగా వుంటామని మీరిచ్చిన సందేశము ఇక్కడ ఫిలాడెల్ఫియాలోనే కాక అమెరికా మొత్తంలో విస్తరింప జేయవలసిన అవసరమున్నది.

ఫాలస్తీన్ నుండి వచ్చిన ఒక ముస్లిం మహిళ కూడ మన కార్యక్రమములో పాల్గొన్నారు. వారు తమ అభిప్రాయమును ఇట్లు తెల్పిరి. మీ సందేశం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నది. నేను ఫాలస్తీన్‌కు చెందిన ఒక చిన్న గ్రామానికి చెందిన మహిళను. నేను బాల్యంలో నేర్చుకున్న బోధనలను ఈ రోజు మీ ప్రసంగంలో ఆలకించడం జరిగింది. ఇక్కడ ప్రస్తావించబడిన బోధనలే అసలైన ఇస్లాం బోధనలు. మనం ఏ వర్గానికి చెందిన వారమైన శాంతిని స్థాపించుటకై అందరం కలసి కట్టుగా పని చేయాలి. మీరు వాస్తవానికి ముస్లిం తెగలన్నింటికి ప్రాతినిథ్యం వహించారు. సద్భావన కల్గిన వారి అభిప్రాయాలు పై విధముగ గలవు. కాని అహ్మదియ్య జమాఅత్ ఒక్కటే ముస్లిం తెగలకు సరైన విధముగా ప్రాతినిథ్యం వహిస్తున్నదని ఇతర ముస్లింలు కూడ గుర్తించినచో ఎంతో బాగుండును.

మరొక మహిళ ఉపాధ్యాయురాలు తమ అభిప్రాయమును ఈ విధముగ తెలియపర్చిరి. మీ శాంతి సందేశం ఎంతో గొప్పగా ఉన్నది. నేను క్యాథలిక్ తెగకు చెందిన మహిళనైనను మీ ప్రతి ఒక్క మాటను ఏకీభవిస్తున్నాను. ఇస్లాం శాంతి సందేశము నిస్తుందని, మానవత సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తుందని నేను ఈ సందర్భముగ ఖచ్చితముగా చెప్పగలను.

ఒక విశ్వవిద్యాలయపు కులపతి ప్రాతినిథ్యం వహిస్తు మన కార్యక్రమములో పాల్గొన్న ఒక ప్రొఫెసర్ తమ అభిప్రాయాన్ని ఈ విధముగ తెలిపారు. మీరు ఈ పట్టణ ప్రజల ఉజ్వల భవిషత్తు గూర్చి వ్యక్తపర్చిన అభిప్రాయాలు రాబోవు తరాల వారికి ఉపయోగపడును కాని నేటి తరానికి కాదు. కేవలం నేటి సమాజం గూర్చి కాకుండా రాబోవు తరాల గూర్చి సూచనలు ఇవ్వడం, ముందు చూపు కల్గి ఉండడం మీలో ఒక ప్రత్యేకతని నేను గ్రహించాను. ఆ తరువాత వారు నా ప్రసంగాను గూర్చి ఉత్తమ పదజాలలతో కొనియాడారు. మరల వారిట్లనిరి. మీరు ఇక్కడ ఒక భీజంను విత్తారు. దానిని కాపాడుకోవడం, పెంచి పెద్ద చేయడం, దానిని సోదరభావాలు గల ఒక మహా వృక్షముగా తీర్చిదిద్దడం మా అందరి కర్తవ్యం.

మరొక మహిళ తమ మనోభావాలను ఎంతో ఉద్వేగంతో ఇలా వ్యక్తపర్చారు. మీ ప్రసంగ పదాలను కన్నీటితో అద్దుకోవాలి. ఎంత మంది ఇలాంటి ప్రసంగాలను చేయగలరు?. ఇది ఒక అద్భుతం. నేను నా ఉద్వేగంను అదుపుచేసుకోలేక పోతున్నాను. తమ సందేశాన్ని విస్తరింపజేయుటకు గట్టిగా, ఉగ్రుగుతులు ఊగించే విధముగా ప్రసంగించవలసిన అవసరం ఏమి లేదు. మీరు ఆ సందేశంను ఎంతో ప్రేమగా, ఆప్యాయతతో మదిలో ఇమడింపజేశారు. పేదల సహాయం కొరకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉంటామని నేను ముందే చెప్పాను. వారికి ఎలాంటి సమస్య ఉన్న మేము దానిని తీర్చుటకు అన్ని విధాలుగా కృషి చేస్తాము.

ఒక అహ్మదియేతర మస్జిద్ ఇమాం కూడ మన కార్యక్రమములో పాల్గొన్నారు. అహ్మదియ్య జమాఅత్ చేసిన ఖుర్ఆన్ అనువాదం వలన నేను మొదటిసారిగా అహ్మదీయులతో కలిసాను. వారి వద్ద మౌల్వీ ముహమ్మద్ అలి గారి అనువాదం గలదు. మరల వారిట్లనిరి. మీ సందేశం ఎంతో అద్భుతమైనది. నేను నూటికి నూరు శాతం మీతో ఏకీభవిస్తున్నాను. ఇదే మా ధ్యేయం, సంకల్పం. మనమందరం ఆధమ్ సంతానం, కావున మనలో ప్రతి ఒక్కరు ఇతరుల మెరుగైన జీవితం కోసం కృషి చేయాలి. మనమందరం కలసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశంను వ్యాపింపజేయాలి. అల్లాహ్ తాలా వీరిని కేవలం మాటలకే పరిమితం చేయకుండా ఆచరణకు తోడ్పడే విధముగా అనుగ్రహించు గాక!.

అనంతరం బైతుస్సమద్ పేరున గల బాల్టీమూర్ మస్‌జిద్ ప్రారంభోత్సవము కూడ జరిగెను. గతంలో ఇదొక చర్చి భవనం, దీనిని కొనుగోలు చేసి, పున:నిర్మాణం చేయించి మస్జిద్‌గా మార్చడం జరిగింది. దైవికముగా ఈ భవన నిర్మాణం పూర్తిగా 99.9% ఖిబ్లా దిశను కలిగి ఉన్నది. అందువలన దీని పున:నిర్మాణంలో అంతగా మార్పు చేయవలసిన అవసరం రాలేదు. అక్కడ నేను ఈ మస్జిద్‌ను గూర్చి వివరముగా ప్రస్తావించలేదు. కావున ఇప్పుడు దాని వివరణలు తెలుపెదను. ఆ భవనం కొనుగోలు కోసం 20 లక్షల డాలర్లను ఖర్చు చేశారు. అందులో పురుషులకు, స్త్రీలకు వేరు వేరు ప్రాంగణములు గలవు. అందులో సుమారు 400 మంది నమాజ్ సలుపెదరు. ఇవియే గాకుండా కార్యాలయాలు, గ్రంధాలయం, తరగతి గదులు, వంటగది, భోజన ప్రాంగణం వంటివి గలవు. జాతీయ రహదారిపై ఈ భవనం గలదు. ఈ రహదారిపై రోజుకు సుమారు 45వేల వాహనాలు ప్రయాణిస్తుంటాయి.

ప్రారంభ వేడుకలో బాల్టీమూర్ మేయర్ కూడ పాల్గొన్నారు. వారిట్లనిరి. మీరు శాంతి గురించి మాట్లాడినారు. నేడు ఈ సందేశము ఎంతో అవసరమైనది. కేవలం మా నగరములోనే కాక మొత్తం రాష్ట్రములో, మొత్తం యు.ఎస్.ఏలో, అనంతరం ప్రపంచమంతటా దీని అవసరము ఎంతో వున్నది. ఈ సందేశమును ప్రతి ఒక్కరు వినవలెనని ఆశిస్తున్నాను. మనము విన్నచో ప్రపంచ సమస్యలకు ఏకైక పరిష్కారం శాంతి అని, మనము పరస్పరం ఒకరినొకరం ప్రేమపూర్వకంగా చూసుకోవాలని మనకు స్పష్టమగును.

ఒక విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ బాల్టిమూర్ మన కార్యక్రమములో పాల్గొని ఇట్లనిరి. మనలో అనేక విభేదాలు ఉన్నప్పటికి అనేక విషయాలలో ఒకే అభిప్రాయమును కల్గి ఉన్నాము. ఇదొక మహా అద్భుతమైన సందేశము. దీని ద్వారా మనము సమాజములో ఒక ముఖ్యమైన మార్పు సృష్టించగలము. మనమందరం కలసి పని చేయాలి, పరస్పరం గౌరవించుకోవాలి. యు.ఎస్.ఏ.సమాజానికి ఈ సందేశము చాలా విలువైనది. మనమందరం అమెరికన్ వారసులమైనందున మనం మనకోసమే కాకుండా మన పిల్లల భవిష్యత్తుకోసం కలసి పని చేయవలసి ఉంటుంది. సమాజంలో అందరం కలసి ముందుకు వెళ్ళవలసి ఉంటుంది. ఈ మహా గొప్ప సందేశము నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది.

48 జిల్లాలకు రాష్ట్ర ప్రతినిధి అయిన ఒక మహిళ అధికారి కూడ మన

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

కార్యక్రమములో పాల్గొనిరి. వారిట్లనిరి. ముసల్మానుల ప్రస్తావనతో సమాజం ఆందోళన చెందుతున్న ఈ ప్రత్యేక పరిస్థితులలో మరియు ఈ దేశంలో చెలరేగుతున్న వంశపారంపర పోటిలో మీ సందేశంను ఆలకించి నేను చాలా ప్రభావితురాలినైయ్యాను. ఇలాంటి పరిస్థితులలో కూడ మీరు మా బాధ్యతల గురించి సూచించినందుకు నేను చాలా ఆనందిస్తున్నాను. అందరిని ప్రేమించు ఎవ్వరిని ద్వేషించకు అని మీరు మాకు చెప్పినారు. ఈ విషయములే మాకు అవసరమున్నవి. ప్రేమ, శాంతి, సమన్యాయం విషయంలో బాల్టిమూర్ ఉన్నత ప్రమాణాలను అవలంభించవలసి యున్నది. ఆ మహిళ ప్రతినిధి భర్త కూడ కార్యక్రమములో పాల్గొన్నారు, వారిట్లనిరి. ఇది చాలా అద్భుతమైన సందేశమని నా భార్య తెల్పినది. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ ఇక్కడ పర్యటించినందున కలిగిన ప్రభావములో మేము సమాజ ఔన్యత్యము కొరకు ఎంత కృషి చేసినా అట్టి ప్రభావం సాధ్యమయ్యేది కాదు.ఈ ముస్లిం కమ్యూనిటి కేవలం ఇక్కడే గాకుండా అమెరికా మొత్తంలో అహ్మదియ్య జమాఅత్ ఒక గొప్ప అదర్శమును నెలకొల్పుతుంది.

ఫాదర్ జో అను ఒక ఫాద్రి గారు కూడ మన కార్యక్రమములో పాల్గొన్నారు. వారిట్లనిరి. మీరు ప్రసంగిస్తున్న సమయంలో మీ ప్రతి పదానికి నేను సంగీభావంను తెల్పుచుంటిని. ఎందుకనగా నేను బాల్టిమూర్‌లోని మస్జిద్‌కు అనేక సార్లు వెళ్లాను. మీరు తెల్పిన విధముగానే గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడి ఇతర మస్జిద్‌లలో ఆచరించుటను నేను చూశానని పూర్తి నమ్మకముతో తెల్పుచున్నాను. మస్జిద్ అన్ని వర్గాల వారి కోసం తెరచి ఉంచబడింది. నేను అనేక సార్లు జుమ సమయంలో మస్జిద్‌కు వెళ్ళాను. నేను ఇక్కడ ప్రసంగించిన విషయాలన్నింటిని అక్కడ ప్రతక్ష్యముగా చూశాను. ఈ విషయాలను ఆలకించినందున నాకు చాలా ఆనందము కల్గినది. ఇక్కడ వివిధ వర్గాలకు చెందిన వారు ఏకమైనారు. శాంతి స్థాపన కోసం చర్చించుకొంటున్నారు. ఈ విషయాలు కేవలం మన పట్టణానికే గాకుండా నేడు ప్రపంచమంతటికి వీటి ఆవశ్యకత చాలా ఉన్నది.

మరొక మహిళ అతిథురాలు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించినది. నేటి పరిస్థితుల దృష్టా ఈ ప్రసంగం నాకు ఒక గొప్ప సందేశముగా గోచరించినది. ముస్లింలు, ముస్లిమేతరులు, నల్లవారు, తెలుపువారి మధ్య అనేక భేదభావాలు గలవు. వీటన్నింటిని రూపుమాపు మార్గమును మనం అన్వేషించవలెను. ఇది పరస్పరం గౌరవించుకోవడం వలనే సాధ్యమవుతుంది. పొరుగువారిని గూర్చి మీరు ఇచ్చిన వివరణ, పొరుగు వారితో వ్యవహరించవలసిన విధానంను గూర్చి మీరు తెల్పిన విషయాలు నన్ను అబ్బురపరిచాయి. ఈ సందేశము ఆలకించిన పిదప ఇస్లాంను గూర్చి ఇంకా తెలుసకోవాలనే కోరిక నాలో పెరిగిపోయింది. ఇందుకు నేను మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

41 జిల్లాలకు రాష్ట్ర ప్రతినిధిగా వ్యవహరిస్తున్న బిలాల్ అలీ అనే ముస్లిం అతిథి ఇట్లనిరి. మీరిచ్చిన సందేశము ఇక్కడి ప్రజలందరిలో ప్రతిధ్వనిస్తుంది. పరస్పర ఐక్యత, ఏకాభిప్రాయము, ప్రేమానురాగము, ఆప్యాయత గల వాతావరణము ఏర్పాటు చేయుటకు ఈ సందేశము ఎంతో ముఖ్యమైనది. ఇస్లాం పట్ల గల భయభ్రాంతులను తొలిగించుటకు ఈ సందేశం చాలా దోహదపడును. మీరు సరియైన సమయములో మాకు అనేక సమస్యలకు పరిష్కారము చూపినారు. ప్రత్యేకించి రాజకీయంగా ఇక్కడి పరిస్థితులను చూసినచో వారు చేయు ప్రకటనలు, ప్రయత్నాలు ముసల్మానులకు వ్యతిరేకముగా ప్రజలను రెచ్చగొట్టుచున్నట్లు గలవు. మీరు ఇక్కడికి వచ్చి ఈ విషయాలపై ఎన్నో మంచి సూచనలను ఇచ్చినారు. ఇలాంటి వాతవరణంలో ఎంతో నేర్పుగా, ఆధారభరితమైన సందేశాన్ని అందించాను, విజ్ఞత గల ఏ వ్యక్తి కూడ దీనిని తిరస్కరించలేడు. సమాజంలో శాంతి స్థాపన ఇంత తేలికగా చేయవచ్చునని నేను మీ ద్వారానే తెలుసుకున్నాను. అదేమనగా, ముందుగా తమ తమ గృహాల నుండే దీనిని ప్రారంభించాలి, పొరుగు వారితో సత్ప్రవర్తనతో మెలగాలి. ప్రపంచము మొత్తాన్ని మార్చడానికి బదులు తమతో కలసి మెలసి ఉన్నటువంటి వ్యక్తుల మధ్య ప్రేమను పంచాలి. వారికి అవసరమైన సేవలు అందించాలి. అప్పుడే ప్రపంచములో శాంతి సామరస్యతలు ఏర్పడును. అంతేగాకా సత్యంవైపు ఆహ్వానించమని ఇస్లాం ధర్మం బోధిస్తున్నట్లుగా, తమ నడవడికే అసలైన ఆహ్వానమని మీరు మరో సులువైన మార్గాన్ని చూపారు. బాల్టీమోర్ సమస్యలను అధిగమించేందుకు అహ్మదియ్య ముస్లిం జమాఅత్ సిద్ధమైనది. సమాజములో ఒక సానుకూల పాత్రను పోషించుటకు తమ సంకల్పమును ప్రకటించిన తరుణంలో ఇదొక ఆచరించదగ్గ ఆదర్శం. అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యులకు ఇలాంటి సానుకూల పాత్రను పోషించు అనుగ్రహమును కల్పించుగాక!

మష్అల్ అను మరొక అతిథురాలు ప్రెస్‌బేట్రేన్ చర్చికి చెందినవారు మంత్రి వర్యులు ఇలా తమ అభిప్రాయమును తెల్పిరి. " ఎంతో అద్భుత సందేశం ఇది. మీరు ఐక్యమత్యం, సోదరభావంపై ప్రత్యేక దృష్టిని సారించారు. భయాందోళలను తొలిగించి ప్రేమానురాగాల వైపు శ్రద్దను చూపారు. ఈ సందేశమెంతో ప్రత్యేకమైనది. మస్జిద్ నిర్మించు లక్ష్యములను గూర్చి మీరు తెలిపిన విషయములు ఆసక్తిని రేకెత్తించాయి. ఆ తరువాత పొరుగువారితో సత్ప్రవర్తనతో మెలుగడం వంటి బోధనలు నాకు క్రొత్తగా అనిపించాయి. క్రైస్తవ మతంలో బోధించినటు వంటి ప్రేమానురాగాల బోధనలే ఇస్లాం ధర్మములో గలవు. కాని మీడియా వారే ఇస్లాంను గూర్చి తప్పుగా ప్రచారం చేస్తున్నారు.

ఒక చరిత్ర కారులైన డాక్టర్ ఫాతిమ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వ్యక్తపర్చిరి. "అమెరికాలో ఇస్లాం" అనే ఆంశంపై నేను రిసర్చ్ చేశాను. ఈ క్రమంలోనే అమెరికాలో ఇస్లాం చరిత్రను అన్వేషించుటకు నేను చాలా కృషి చేశాను. నేను ధార్మిక పరిశీలకురాలిని కాను, నేను కేవలం ఒక చరిత్రకారురాలిని. ఈ క్రమంలోనే మీరు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ ఈ కాలంలో ఇస్లాం పునరుద్ధరణ కోసం చాలా కృషి చేశారని తెలిపారు. ఇక ఈ కోణంలో కూడ నేను పరిశోధించవలసి యున్నది. ఇకపై నా పరిశోధన కేవలం హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ అలైహిస్సలాతో వస్సలాం ఒక్కరే గాకుండా పునరుద్ధరణకు దోహదపడిన వారి రచనలు, ఉపదేశాలు అని తెలుసుకొన్నందుకు నాకు ఆనందం కలుగుతుంది. మీ సందేశం ఎంతో అమోఘమైనది. ఇస్లాం సద్భావనను మీరు కేవలం ఇతర మతాల వరకే పరిమితం చేయకుండా ఆయా మతాల ప్రజలతో కూడ ఉత్తమముగా వ్యవహరించాలని సూచించారు. ధార్మిక, రూపురేఖల భేదభావాలు లేకుండా అందరు కలసి మెలసి మానవ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలనే మీ ఆలోచన ప్రశంసనీయమైనది. ముసల్మానులమైనందున అనుమానంతో చూస్తుంటారు. ఇలాంటి స్థితిలో ఒక ముస్లిం వ్యక్తి ఇస్లాం బోధనలను నిర్భయముగా బోధించడం ఎంతో విశిష్టతను సంతరించుకొనును.

నవంబర్ 3వ తేదిన వర్జినియాలో కూడ మస్‌జిద్ ప్రారంభోవత్సము జరిగినది. ఆ మస్‌జిద్‌కు మస్రూర్ అని నామకరణం చేయడం జరిగినది. ఇది కూడ ఒక చర్చి భవనం. దీనిని కొనుగోలు చేయడమైనది. 17.6 ఎకరాలతో కూడి యున్నది. 5 మిలియన్ డాలర్లతో ఈ ప్రాంతమును కొనుగోలు చేయడం జరిగినది. ఆపై దీని పున: నిర్మాణం కొరకు మరల 75వేల డాలర్లను ఖర్చు చేయడం జరిగింది. ఈ భవనం కూడ ఖిబ్లా దిశకు అనుకూలంగా ఉన్నది. ఈ భవన విస్తీర్ణం 22,400ల ఫీట్లు. స్త్రీ పురుషుల కోసం రెండు వేరు వేరు ప్రాంగణములు గలవు. వాటిలో 650మంది నమాజ్‌లు సలుపవచ్చును. ఇవియే గాకా కార్యాలయాల కోసం 11 గదులు గలవు. ఒక గ్రంథాలయం, ఒక సమావేశ ప్రాంగణం, ఒక వంటగది కూడ ఈ భవనంలో గలవు.

కోరి స్టోర్ట్ అనే యు.ఎస్.ఏ.రిపబ్లికన్ అభ్యర్థి ఇట్లనిరి. నేను విన్న ఉపన్యాసము ఎంతో ఆకర్షణీయమైనది, వివేకవంతమైనది. ప్రేమించు అందరిని ద్వేషించకు ఎవ్వరిని అనే సందేశమును అమెరికాతో సహా ప్రపంచమంతా అతి శ్రద్ధతో వినవలెను, దానిని ఆచరించవలెను. ప్రపంచ పరిస్థితులు ఆగమ్యగోచరంగా వున్న తరుణంలో మత స్వేచ్ఛ ప్రచారము చేయవలసిన అవసరమున్నది. మీరు దేశ ప్రయోజనమునకు ఎంతో సేవ చేయుచున్నందుకు ఈ మస్‌జిద్ మాకు గర్వ

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

కారణం.

వర్జీనియాకు చెందిన సెనేట్ అభ్యర్థి అయినటువంటి మాట్ వాటర్స్ అను అతిథుడు తన అభిప్రాయమును ఈ విధముగా తెలిపెను. నేను ప్రసంగంను విన్నాను. నేను ఆధ్యాయనం చేయుదును. ఇంటర్‌నెట్ నుండి సమాచారమును సేకరించెదను. ఇస్లాంను గూర్చి నేర్చుకొనుటకు నేను మీ మస్జిద్‌కు పదే పదే వచ్చెదను.

మరొక క్రైస్తవ అతిథుడు ఇలా తెలిపెను. నేటి పరిస్థితులకు అనుకూలముగా మీ సందేశం గలదు. ఇది చాలా అవసరం. నేను శాంతి సందేశమును విన్నాను. చాలా ప్రభావితుడినైనాను, ఆశ్చర్యపోయాను.

మరల 51వ జిల్లాకు చెందిన వర్జీనియా దేశపు ప్రతినిధి తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి. ఈ సందేశం ఎంతో అద్భుతమైనది. ఆకర్షించునది. ప్రత్యేకించి నేటి అమెరికా పరిస్థితులకు ఈ సందేశం ఎంతో అవసరం. ప్రేమాభిమానాలు, ఐక్యమత్యము కూడినది మీ సందేశం. తమపై ఇతరులకు ప్రాధాన్యతనిమ్ము, నిస్వార్థముగా సేవ చేయుము. నేటి రాజకీయ పరిస్థితులలో మనకు ఇలాంటి సందేశమే కావలెను. తమపై ఇతరులకు ప్రాధాన్యత నిచ్చు సందేశం చాలా గొప్పది, ఆధ్యాత్మికతో కూడుకున్నది. తమ పొరుగు వారిని పట్టించుకోవడం, ఇతరులకు సౌకర్యాలు కల్పించడం వంటివి చాలా గొప్ప విషయాలు. ఇలాంటి సందర్భాలలో సాధారణముగా వ్యక్తులు గర్వమును ప్రదర్శించెదరు. కాని మీరు మాత్రం ఇతరులకు ప్రాధాన్యతనిమ్మని బోధించారు.

ఒక అతిథి ఎలెక్స్ కేసే ఇట్లనిరి. నేను చాలా ప్రభావితుడినైనాను. నేను హెూలో కాస్ట్ సర్వేయర్‌ను అయినందున నేను ఎంతో ఉద్వేగమునకు గురి అయ్యాను. మీ సందేశము ఎంతో ఆకర్షణీయంగా ఉంది. ఒక్కొక్క అక్షరము నా ఆత్మను సైతం ప్రభావితం చేసింది. మీ ప్రసంగం ఎంతో విజ్ఞతభరితమైనది. విద్వేషముతో మనం పోరాడలేము. ఈ విద్వేషాలను అంతమొందించుటకు ఒకే ఒక మార్గం గలదు. అదేమనగా ప్రేమను విస్తరింపజేయుటకు మనం జిహాద్ చేయవలెను. ద్వేషాన్ని ప్రేమతో అంతమొందించవలెను. ఈ ప్రేమను అన్ని ధర్మాల వారిలో ఏర్పర్చుటకు ప్రయత్నించవలెను. ఇలాంటి ప్రేమానురాగాల ఎన్నో ఉదాహరణలు మన సమాజంలో కనిపిస్తుంటాయి. అందుకు అతి పెద్ద నిదర్శం ఈ రోజు ఇక్కడ మీరు చేపట్టుచున్న ఈ కార్యక్రమం. కాని నేడు మీడియా విధానంను చూసినచో కొందరు వ్యక్తులు చేయు కార్యకలాపాలను పదే పదే చూపి త్రప్పు ద్రోవ పట్టిస్తుంది. కావున మనము దానిని ప్రక్కకు పెట్టి పరస్పరం ప్రేమానురాగాలను పంచుకొనుటకు ప్రయత్నించాలి. " వీరు ఎంతో ఉద్వేగం గలవారు. కార్యక్రమం తరువాత వారు నన్ను కలిసినప్పుడు ముందుగా కొంత ఉద్వేగమునకు లోనైనప్పటికి ఆ తరువాత మీ సందేశం నన్ను ఎంతగానో ప్రభావితం చేసిందని రోదించసాగెను.

న్యూజెర్సీలో సర్జికల్ కో ఆర్డినేటర్ విధులు నిర్వహిస్తున్న మరొక మహిళ అతిథురాలు షనీన్ గారిట్లనిరి. దుష్టులైన కొందరి చర్యల వలన ఆ మతమును మొత్తానికే నిందించుట ఒక దౌర్జన్యమనబడునని ఇస్లాం అందమైన బోధనల గురించి నేను కూడ అభిప్రాయపడుచున్నాను. మా అమెరికాలో ప్రతి రోజు ఏదో ఒక దుర్ఘటణ జరుగుతూనే ఉంటుంది. అందుకని వారి ధర్మము మొత్తమును తప్పు పట్టడం సమంజసం కాదు.

గత 40 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న మరొక మహిళ అధికారి ఇట్లనిరి. ఈ ప్రసంగం ప్రపంచమంతటికి ఒక సందేశం. ఇందులో ప్రేమానురాగాలు, శాంతి సామరస్యాలు, అభిమానం, ఇతరుల హక్కులను గూర్చిన ప్రస్తావన గలదు. ఇక్కడ వివిధ రూపు రేఖలకు చెందిన 4 లక్షల60వేల మంది జీవిస్తున్నారు. నేటి ప్రసంగంలో అత్యంత ప్రాధాన్యమైన అంశం పొరుగు వారితో సత్ప్రవర్తనతో మెలుగడం.

పి, ఎచ్.డి పూర్తి చేసి క్రిమియాలజిస్ట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళ అతిథురాలు డాక్టర్ కింబ్రేలే గారు ఇట్లనిరి. " నేటి ప్రసంగంలో సామరస్యత, సమన్యాయమును గూర్చి ఎంతో నిగూఢమైన సందేశమును ఆలకించు భాగ్యము లభించినది. ఎలాంటి భేదభావం లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యతతో ఉండుటకు ప్రయత్నించవలెను. నేటి ప్రసంగంలో ఇస్లాం వాస్తవికతను మీరు మా ముందుంచారు. దాని సారాంశము శాంతి, సామరస్యత, సమన్యాయం, సమానత్వంను నెలకొల్పడం." ఆ తరువాత వారు తమ అభిప్రాయమును వెల్లడిస్తూ ఉద్వేగంనకు లోనయ్యారు. నేడు దౌర్జన్యం, దుష్టత్వమును ప్రదర్శించు ప్రజలు, ధర్మము పేరుతో మన సమాజంలో అల్లరులు, అరాచకాలకు తెరతీస్తున్నారు. వాస్తవానికి వారికి ధర్మానికి ఎలాంటి సంబంధం లేదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించినచో ఎంత బాగుండును? అని కన్నీటి పర్యంతమయ్యారు.

లోరీన్ అను ఒక మహిళ అతిథురాలు తమ అభిప్రాయములను వెల్లడించుచు ఇట్లనిరి. నేను గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతములోనే ఉంటున్నాను. మారుతున్న ఇక్కడి పరిస్థితులను కూడ ఎప్పటికప్పుడు పరిశీలించు చున్నాను. కొన్ని రోజుల క్రింద జరిగిన కాల్పులు ఎంతో బాధను కల్గిస్తున్నాయి. ఇలాంటి సమయంలో ప్రేమానురాగాలతో కూడిన ఈ సందేశం ఎంతో వైభవోపేతంగా నిలిచింది. నన్ను ఇక్కడికి ఆహ్వానించినందుకు నాకు చాలా సంతోషము కలుగుచున్నది. ఇక్కడికి వచ్చినందుకు అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ గురించి నాకు ఎంతో తెలిసినది. ఈ ప్రాంతములో మస్‌జిద్ నిర్మాణం అనేది అందాన్ని రెట్టింపు చేయునది. ఇది శాంతికి నిలయమైనందున దీనితో నాకెలాంటి ప్రమాదము లేదు. నేను ముస్లింను కాను. అయినా కూడ నన్ను ఈ మస్జిద్‌కు అహ్వానించడం జరిగింది. కావున నేను వచ్చాను. మన సమాజానికి ఇలాంటి ఆదర్శమే అవసరం. ఇకపై కూడ మీరు ఇక్కడ అనేక ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని, వాటిలో కూడ ఇతర ధర్మాల వారిని ఆహ్వానిస్తారని నేను ఆశిస్తు ముగిస్తున్నాను.

ఈ మస్‌జిదుల ప్రారంభోత్సముతో పాటు గోయిటెమాలాలో హ్యూమేనిటి ఫస్ట్ ద్వారా నిర్మించబడిన ఒక ఆసుపత్రిని ప్రారంభించామని చాలా మందికి తెలుసు. ఆ ప్రాంతీయులకు కూడ రాజకీయ నాయకులతో పరిచయం గలదు. అక్కడి ఒక మెంబర్ ఆఫ్ కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యురాలు యు.కే జల్సాకు కూడ రెండు సార్లు వచ్చారు. వారు నన్ను స్వాగతించుటకు విమానశ్రయంనకు కూడ వచ్చారు. వారు ఆసుపత్రిని గూర్చి చాలా మంచి అభిప్రాయములు వెల్లడించిరి. అదే విధముగా జమాఅత్ మా దేశములో ఆసుపత్రి నిర్మించి, కమ్యునిటీలలో ప్రేమానురాగము, ఐక్యత కలిగించుటకు కృషి చేయుచున్నందున జమాఅత్‌నకు కృతజ్ఞతలు తెలిపిరి.

వైస్ మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ పీరాగోయెకు చెందినా రాబర్ట్ కీను గారు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొని ఇట్లనిరి. ఇదొక గొప్ప వేడుక. ఒకే జమాఅత్‌కు చెందిన సభ్యులు కలిసి దీనిని పూర్తి చేసినందుకు నేను ఆశ్చర్యానికి లోనైనాను. నిరుపేదలకు సహకరించుటకు, మానవుల పట్ల ప్రేమను ఆచరణాత్మక ప్రదర్శించిన విధానం ఇది. మానవ సమాజం ఈ ప్రేమ మార్గమును ఎంచుకున్నచో ప్రపంచములో శాంతి ఏర్పడును. ఇస్లాం ధర్మమును, సమాజంను అతి సమీపంగా చూచునట్టి గొప్ప అవకాశం నాకు కల్గింది. జమాఅత్ అహ్మదియ్యను గూర్చి నాలో కల్గిన ఎన్నో ప్రశ్నలకు ఇక్కడ సమాధానం దొరికింది. కొన్ని సంవత్సరాల క్రితం నుండే అహ్మదియ్య జమాఅత్ పీరాగోయెలో స్థిరపడింది. వారి ఆహ్వానం మేరకే నేను పీరాగోయె నుండి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనుటకు ఇక్కడి వచ్చాను.

గోయిటే మాలన్‌కు చెందిన డాక్టర్ డియాన గారిట్లు తెల్పిరి. ఈ ప్రసంగంలో నిరుపేదలకు సహాయం అందించమని సందేశం అందించడం జరిగింది. కావున నేను కూడ ఇందుకు అనుగుణముగా నడుచుకుంటాను. నిరుపేదలకు సహాకరిచదని ధర్మం తెలుపుతుందనే విషయాన్ని ఖలీఫా గారు తమ ప్రసంగంలో తెల్పినారు. ఇందుకు దేవునికి కృతజ్ఞతలు.

గోయిటెమాలాలోని ఒక పత్రికాకారుడు ఇట్లనిరి. మతములో నిర్బంధము లేదు, పరస్పరం ఒకరు మరొకరికి సహకరించుకోవలననే విషయము అన్నిటికంటే ఎక్కువగా ప్రభావితం చేసింది. ఈ సందేశమే ఇమామ్ జమాఅత్ మాకు అందించారు. మనమందరము సమాన హక్కులు కలిగివున్నాము, ప్రతి మానవుడు ప్రామాణిక జీవితము గడపాలని కూడ సందేశమందించారు.

ఎల్ పీర్ యుదీకోకు చెందిన పత్రికకారుడు ఫర్నాండో ఫెనితా గారిట్లు తెల్పిరి. మీరు ప్రసంగించిన ప్రసంగం నన్ను ఎంతగానో ప్రభావితం చేసింది. మిమ్ము కలువడం వలన ఎంతో ప్రయోజనం చేకూరింది. నాసిర్ ప్రాజక్ట్ అనేది ఎంతో గొప్ప ప్రాజక్ట్ అని నేను సవినయముగా తెల్పుచున్నాను. అంతేగాకా మాకు ఇలాంటి మరికొన్ని ప్రాజక్టులు కూడ కావాలని ఆశిస్తున్నాము.

మరొక బ్యాంక్ మేనజర్ ఇట్లనిరి. ఎంతో అందమైన, సులభముగా అర్థం చేసుకోగలిగిన సందేశం ఇది. మానవసేవ చేయడం అందరి బాధ్యత అని ముస్లిం సమాజం తరుపున పిలుపునివ్వడం జరిగింది. జమాఅత్ అహ్మదియ్య సిద్ధాంతాలను గూర్చి నేడు తెలుసుకోగలగడం ఎంతో అదృష్టం, ఇకపై కూడ మరిన్ని విషయాలు తెలుసుకొనుటకు ప్రయత్నించెదను.

గోయిటె మాలాలో రివ్యూ ఆఫ్ రిలీజియన్స్ స్పేనిష్ సంచిక కూడ ప్రారంభించడం జరిగింది. అమెరికా, తాథేని అమెరికా, సెంట్రల్ అమెరికా మొదలగు ప్రాంతాలలో సుమారు 400 మిలియన్ ప్రజలు స్పెయిన్ భాషలో మాట్లాడుతుంటారు. స్పెయిన్ ప్రజల పట్ల మనకు ఆసక్తి కల్గినప్పుడు గోయిటెమాలాకు చెందిన ఒక

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 30 JAN 2025, Issue No - 5.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

మన అహ్మదీయ విధేయుడు, వీరు గోయిటేమాలాలోనే ప్రథమ అహ్మదీయులు డేవిడ్ గారు, "స్పెయిన్‌లో ఇస్లాంను వ్యాపింపజేయాలని మీరు ఆసక్తిని కనబర్చుతున్నారు. కాని అక్కడి జనాభా కేవలం 40 మిలియన్లు మాత్రమే. అదే మా దేశ ప్రజల సంఖ్య 400 మిలియన్లు, అయినను మీరు మావైపు ఎలాంటి శ్రద్ధను చూపడం లేదు" అని విన్నవించారు. వారి విన్నపం తరువాత ఆయా దేశాలలో క్రమంగా ప్రచార కేంద్రాలను ప్రారంభించుట వైపు దృష్టి సారించాము. జామిఅ విద్యార్థులను కూడ ఆయా దేశాలకు పంపడం జరుగుతుంది. అల్లాహ్ తఆలా కృపానుసారము అక్కడ నెమ్మది నెమ్మదిగా జమాఅత్‌లు ఏర్పడుచున్నాయి. మొత్తానికి అక్కడ కూడ స్పెయినీస్ భాషలో రివ్యూ ఆఫ్ రిలీజియన్స్ సంచికను ప్రారంభించడం జరిగింది.

ఇవి పరుల అభిప్రాయాలు. ఇరుగు పొరుగు దేశాల అహ్మదీయులు కూడ గోయిటెమాలలో పాల్గొనిరి. వర్తమాన ఖలీఫాను మొదటి సారి కలసిన వారి మనోభావాలతో కూడిన అభిప్రాయములు వెల్లడించిరి. ఖిలాఫత్ పట్ల అభిమానము వారి కనులు, హృదయముల నుండి స్పష్టముగా వెలువడుచుండెను.

మెక్సీకో నుండి వచ్చిన ఒక నూతన అహ్మదీ మహిళ అతిథురాలు లాయిరహ్ మాల్డె గారు నా పర్యటనకు కొన్ని రోజుల ముందే బైఅత్ చేసిరి. వారిట్లనిరి. ఈ గోయిటెమాలకు వచ్చిన తరువాత దేవుడు కోరుకున్నచోటనే నేను ఉన్నాను అనే భావన నా మనస్సులో గట్టి ఏర్పడింది. నేను ఆధ్యాత్మికంగా, భావాలపరంగా ఎంతో మనశ్శాంతి, సుఖమును పొందుచున్నానని అనుటలో ఎలాంటి సందేహం లేదు. ఇతర దేశాల అహ్మదీ సోదరులు, సోదరీమణులను కలిసినందుకు విశ్వాసము తాజాదనము పొందెను. అన్నిటి కంటే పెద్ద విషయమేమనగా వర్తమాన ఖలీఫా గారి ఆధ్వర్యంలో నమాజులు చదివినందుకు అల్లాహ్ తఆలా, అహ్మదియ్యత్ పట్ల నాలో విశ్వాసము ఎంతో పెరిగినది. ఈ మార్గములో స్థిరంగా వుండాలని నేను ఆశించుచున్నాను. అల్లాహ్ తఆలా ఇందుకు అనుగ్రహించుగాక!

మరల మెక్సీకో నుండి క్రొత్తగా బైఅత్ చేసిన ఈవన్ ఫ్రాన్సిస్కో గారిట్లనిరి. మేము వర్తమాన ఖలీఫా గారి హస్తములపై బైఅత్ చేశాము. అక్కడి మస్జిద్‌లో బైఅత్ కార్యక్రమము కూడ జరిగింది. ఆ వేడుకలోని ఒక్కొక్క క్షణమును పదాలలో వర్ణించలేము. ఆ సమయంలో నా శరీరమంతా వేడెక్కిపోయినట్లుగా నేను అనుభూతిని పొందాను. నాకు చెమటలు పట్టినవి, నా శరీరములో ఒక విద్యుత్తు ప్రవహించుచున్నట్లు, దాని ప్రవాహంతో నా పాపములన్నిటిని తీసుకెళ్లినట్లు కూడ అనుభూతిని పొందాను.మాకు ఖిలాఫత్ ప్రసాదించినందుకు అల్లాహ్ తఆలాకు లక్షలాది కృతజ్ఞతలు. మంచి వైపు ప్రయాణించుటకు ఇది మొదటి అడుగు, ఇది నాలో ఒక మార్పు సృష్టించునని నాదొక విశ్వాసం.

మెక్సీకో నుండి మరల వచ్చినటు వంటి ఒక నూతన అహ్మదీయులు మిగల్ ఆంజెల్ గారిట్లనిరి. వాస్తవమేమనగా ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌లో ఎలాంటి భేదాభావాలు లేవు. మమ్ములను వేరు చేయుటకు ఎలాంటి అడ్డుగీత కూడ ఎక్కడ లేదు. మనమందరం సోదరులం. ఒకవేళ ఏదేని వ్యత్యాసం ఉన్నచో అదే భాష పరమైనదే, అంతేగాని మనమందరం సోదరులం. వర్తమాన ఖలీఫా ఆధ్వర్యంలో నమాజ్ సల్పునప్పుడు కూడ మనం 10 నుండి 15 దేశాలకు చెందిన వారమైనప్పటికి మనలో ఐక్యత గలదు. అందరము ఒకే ఖలీఫా గారి ఆధ్వర్యంలో నమాజ్ సల్పుచున్నాము.

మరల వసీంతే బ్రెవోనీస్ గారిట్లు తెల్పిరి. నేను మక్సీకో పట్టణానికి చెందిన జమాఅత్ సభ్యుడిని. గోయిటేమాలా వెళ్ళుటకు అనుమతి లభించినదని తెలియగానే నేను చాలా సంతోషించాను. పైగా అక్కడ ఖలీఫాను కలుసుకునే అవకాశం లభిస్తుందని తెలియగానే నా ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. నేను కొంత కాలం క్రిందటే మెక్సీకోలో బైఅత్ చేశాను. కాని ఖలీఫా గారి హస్తములపై బైఅత్ చేయుటను నేను నా జీవితంలో ఎన్నడు మరవలేను, ఆ భావనను పదాలలో వర్ణించలేను. నేను నా కన్నీటి తుడుచు కుంటూ నా జీవితంలో ఇదొక మరుపురాని అనుభూతి అని ప్రకటిస్తున్నాను.

మరల హొండూరస్ దేశం నుండి వచ్చినటు వంటి ఒక నూతన అహ్మదీ అతిథురాలు రోజా డాల్మీ గారిట్లనిరి. మొదటిసారిగా నేను నా దేశం నుండి బయటికి వచ్చు అవకాశంను పొందాను. పైగా చాలా దూరపు ప్రయాణంను కొనసాగించాను. మాకు హొండూరస్ నుండి గోయిటేమాలకు రావడానికి 16 గంటల సమయం పట్టింది. ప్రయాణంలో మాకు అనేక ఇబ్బందులు ఎదురైనాయి. కాని మేము జమాఅత్ మస్జిద్‌ను మరియు ఖలీఫా గారిని చూడగానే మా ప్రయాణపు అలసటంత క్షణాలలో మాయమైపోయినది. ఆ తరువాత అతి ప్రియమైన, మంచి వ్యక్తిత్వం గల జమాఅత్ సోదర సోదరీమణులను కలుసుకొన్నాము. వారందరు ఒకే కుటుంబ సభ్యుల వలే మాతో వ్యవహరించారు. అమెరికా నుండి వచ్చిన మరొక అహ్మదీ అతిథురాలు ఇట్లనిరి. వారు నన్ను తమ కూతురుగా చూసుకున్నారు. ఈ ప్రయాణంలో అత్యంత అరుదైన ఘట్టం వర్తమాన ఖలీఫా గారిని కలుసుకోవడం. స్వతహాగా నేను ఏమి మాట్లాడలేదు. ఎందుకనగా మేము మరొక అద్భుత ప్రపంచంలో ఉన్నామనే అనుభూతిని పొందుచున్నాము. అక్కడే కూర్చొని ఆ దృశ్యాన్ని చూస్తు ఉండాలని, ఖలీఫా గారి సంభాషణలను వినాలనే కుతూహలం పెరుగుతూ పోయింది. అభివర్ణించలేని అనుభూతి అది. ఈ ప్రయణంలో జమాఅత్‌ను గూర్చి పరిజ్ఞానంలో నాకు మరికొంత అవగాహన పెరిగింది. అంతేగాకా మాకు అక్కడ నజం చదువే అవకాశం కూడ లభించింది.

మరల హొండూరస్‌కు చెందిన ఎడివిన్ అర్మాండో గారిట్లనిరి. వర్తమాన ఖలీఫా గారిని కలుసుకొను అదృష్టంను పొందడమే ఈ ప్రయాణపు విశిష్టత. నేను చాలా ప్రశ్నలు అడిగాను, వాటన్నిటికి నాకు సమాధానాలు దొరికాయి.

మరల ఎక్వడోర్ నుండి విచ్చేసిన ఒక నూతన అహ్మది ఇట్లనిరి. వర్తమాన ఖలీఫా రావడం వలన నాకొక అరుదైన నిధి లభించినది. ఆధ్యాత్మికత, శాంతి, ఆనందము, సంతోషకరమైన భావాలు నన్ను సంతరించుకున్నవి. నాకు చాలా తృప్తి కలిగినది. బైఅత్ సందర్భమున వారు తమ పవిత్ర హస్తమును నా చెయ్యిపై పెట్టుట నాకెన్నడు లభించని సత్కారమిది.

ఎక్వడోర్ నుండే వచ్చిన ఒక మహిళ సభ్యురాలు, వీరు గత సంవత్సరమే బైఅత్ చేసి జమాఅత్‌లో చేరినారు ఇట్లనిరి. గోయిటెమాలాకు ప్రయాణించడం నాకు నా కుమారుడికి ఎంతో ఎంతో ఆనందాన్ని కలుగజేసింది. మొదటిసారి వర్తమాన ఖలీఫాను కలుసుకోవడం ఎంతో గొప్ప అనుభూతినిచ్చింది. పైగా మాలో ఓర్పు, వినయం, అభిమానపు అనుభూతులు కూడ కలిగాయి. పరిచయ సమయంలో నా కుమారుడు ఖలీఫతుల్ మసీహ్‌ని ఆలింగనం చేసుకోవడం నాకు పట్టలేని ఆనందాన్ని కల్గించింది. దానిని మేమొక శుభముగా, అదృష్టముగా భావిస్తున్నాము. ఎక్వడోర్ తిరిగి వెళ్ళడం నిజానికి మాకు బాధను కల్గించును. ఎందుకనగా మాకు అహ్మదీ సోదర సోదరీమణులు, ఖలీఫ గారు పదే పదే గుర్తుకు వచ్చెదరు. మరల కలుసుకుంటామనే ఆకాంక్షతో వెళ్ళుచున్నాము.

అనంతరం గోయిటెమాలాలోని ఒక నూతన అహ్మది సులెమాన్ రోదో గారిట్లనిరి. వర్తమాన ఖలీఫా గోయిటె మాలా రావడం మా కొరకు ఒక గొప్ప అదృష్టము. వారిక్కడికి రావడం మా జమాఅత్‌పై అల్లాహ్ తఆలా కురిపించిన శుభం. వారు గోయిటెమాలా వస్తున్నారని మాకు తెలిసినప్పుడు మా సంతోషానికి అవదుల్లేకుండా పోయాయి. నాలో ఒక రకమైన ఆధ్యాత్మిక ధృఢత్వము ఏర్పడడం మొదలయ్యెను. ఇప్పుడు నేను నాలో చాలా మార్పు చూస్తున్నానడంలో ఎలాంటి అనుమానం లేదు.

మరల గోయిటెమాలాకు చెందిన మరొక నూతన అహ్మదీయురాలు లీజా పింతో గారిట్లనిరి. ఖలీఫతుల్ మసీహ్ గోయిటెమాలకు వచ్చినందుకు నేను అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెల్పుచున్నాను. నేను ఈ అవకాశంను ఒక గొప్ప గౌరవంగా, అదృష్టముగా భావిస్తున్నాను. నాకొక అద్భుతమైన అనుభవం లభించింది. నా హృదయం ఆనందంతో నిండిపోయింది.

**(తదుపరి సంచికలో)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz